



# రాయల్ జర్నలిజం

RNI : APBIL/2023/86665

ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 179 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | మంగళవారం 23 జూలై 2024 | పేజీలు : 8 వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 179 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 23 TUESDAY JUNE 2024 | PAGES : 8 | Rs :2-00


## అప్పటి నాటకాన్నే జగన్ మళ్లీ మొదలుపెట్టారు: సీఎం చంద్రబాబు



అమరావతి: అక్రమ కేసులు ఎదుర్కొని 53 రోజులు జైల్లో ఉన్నానని సీఎం చంద్రబాబు తెలిపారు. కక్ష సాధింపు చర్యలకు దిగాలంటే ముందుండాల్సింది తానేనని.. కానీ ప్రజలు మనల్ని అందుకోసం గెలిపించలేదనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. అసెంబ్లీ కమిటీ హాల్‌లో నిర్వహించిన కూటమి నేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. దాదాపు గంటన్నరపాటు సమావేశం సాగింది. ఇందులో ఇసుక, శాంతి భద్రతలపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ "శాంతిభద్రతలకు ఎవరు విఘాతం కలిగించినా ఉపేక్షించేది లేదు. తప్పు చేసిన వారిని చట్టప్రకారమే కఠినంగా శిక్షిద్దాం. వివేకా హత్య కేసులో నడిపిన నాటకాన్నే జగన్ మళ్లీ మొదలుపెట్టారు. వినుకొండ వ్యవహారంలో అదే కుట్ర చేస్తున్నారు. ప్రభుత్వం వచ్చి నెల రోజులు కాలేదు.. అప్పుడే విమర్శలా? గవర్నర్ ప్రసంగాన్ని తొలిరోజే అడ్డుకోవడం సరైన పనేనా? తప్పులు చేయడం.. పక్కవారిపై నెట్టేయడం జగన్‌కు అలవాటు. వివేకా హత్య విషయంలో ఇతరుల పైకి నెపం నెట్టేసే ప్రయత్నం చేశారు" అని అన్నారు. ఇసుక జోలికి వెళ్లొద్దని ఎమ్మెల్యేలకు సీఎం సూచించారు. ఇసుక ధరల విషయంలో కొన్ని ఇబ్బందులు వస్తున్నాయని పలువురు ఎమ్మెల్యేలు ఆయనకు తెలిపారు. ఉచిత ఇసుక విధానాన్ని పారదర్శకంగా అమలు చేద్దామని.. దీనిపై మరిన్ని సూచనలు ఉంటే చెప్పాలన్నారు. డబ్బుల్లేవని పనులు ఆపలేమని.. ఇబ్బందులున్నా ముందుకెళ్లాలన్నారు. ముందుగా రోడ్లకు పడిన గుంతలు పూడ్చే కార్యక్రమం చేపడదామని చెప్పారు. మూడు పార్టీల మధ్య సమన్వయం అంశాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రస్తావించారు. ఈ విషయంలో సీఎం చంద్రబాబు తీసుకునే నిర్ణయానికి తనతో పాటు జనసేన ఎమ్మెల్యేలు మద్దతిస్తారని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తొలిరోజు సభలో జగన్ ప్రవర్తన అసహ్యం కలిగించిందన్నారు.

## పార్లమెంట్ రాజకీయాలకు కాదు.. దేశం కోసం: ప్రధాని మోదీ




న్యూఢిల్లీ : రాజకీయాలు చేయడానికి పార్లమెంట్ వేదిక కాదని.. దేశం కోసం ఉందని ప్రధాని మోదీ ప్రతిపక్షాలకు హితవు పలికారు. నేడు పార్లమెంట్ సమావేశాలకు ముందు ఆయన మాట్లాడుతూ "మనం 2029 ఎన్నికల్లో మరోసారి తలపడదాం. అప్పటివరకు పార్లమెంట్‌ను మహిళలు, రైతులు, యువత జీవితాలను బాగు చేసేందుకు వాడదాం" అని పేర్కొన్నారు. సభలో నిరంతరం గందరగోళం వల్ల కొందరు సభ్యులు తమ పాయింట్లను చెప్పలేకపోతున్నారని పేర్కొన్నారు. ప్రజలు తీర్పు ఇచ్చేశారని చెప్పిన మోదీ.. ఇక ఆ రాజకీయాల నుంచి పార్టీలు బయటకువచ్చి దేశం కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. ఈసారి ప్రవేశ పెట్టబోయే బడ్జెట్ అత్యంత కీలకమైందని ప్రధాని మోదీ అభివర్ణించారు. వచ్చే ఐదేళ్లకు తమకు కార్యనిర్దేశం చేసేదిగా ఈ బడ్జెట్ ఉంటుందని పేర్కొన్నారు. అంతేకాదు.. వికసిత్ భారత్‌కు ఇది పునాది వేస్తుందని చెప్పారు. దాదాపు 60 ఏళ్ల తర్వాత మూడోసారి ఒకే ప్రభుత్వం అధికారం చేపట్టిందన్నారు. కేంద్రంలో ఎన్డీయే సర్కారు మూడోసారి కొలువుదీరిన తర్వాత తొలిసారి బడ్జెట్‌ను సమర్పించేందుకు పార్లమెంటు సోమవారం నుంచి సమావేశమైంది. ఈ సమావేశాలు ఆగస్టు 12 వరకు కొనసాగుతాయి. మంగళవారం పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ప్రభుత్వం ఆరు బిల్లులను సభామోదం కోసం తీసుకురానుంది. కాగా, నీట్ ప్రశ్నపత్రం లీకేజీ, రైల్వే భద్రత, కావడి (కన్వర్) యాత్ర మార్గంలో హోటళ్లపై యజమానుల పేర్లు రాయాలనే నిబంధన వంటి అంశాలపై కేంద్రాన్ని ఐక్యంగా నిలదీయాలని విపక్షం భావిస్తోంది. మరోవైపు బడ్జెట్ సమావేశాల కార్యాచరణపై చర్చించేందుకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ప్రభుత్వం దీనిని నిర్వహించింది.

## వైకాపా హయాంలో అన్ని రంగాలు నష్టాలను చవిచూశాయి: గవర్నర్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ సమ్మిళిత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ తెలిపారు. సీఎం చంద్రబాబు విజనరీ నాయకుడని కొనియాడారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. "విభజన వల్ల ఏపీకి నష్టం కలిగింది. రాజధాని హైదరాబాద్‌ను కోల్పోయాం. 2014లో చంద్రబాబు సీఎం అయ్యాక ఏపీ అభివృద్ధి, రాజధాని నిర్మాణానికి ఆయన తీవ్రంగా కృషి చేశారు. 2014-19 మధ్య రాష్ట్రంలో పెట్టుబడుల వరద కొనసాగింది. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చాక అన్ని రంగాలు నష్టాలను చవిచూశాయి. ఎన్నికల ప్రక్రియలో ప్రజలు చురుగ్గా పాల్గొన్నారు. మార్పు కావాలని ఆకాంక్షించారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యత సభ్యులపై ఉంది" అని గవర్నర్ అన్నారు.

## మే 4వ తేదీ కంటే ముందే పేపర్ లీక్: చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ వ్యాఖ్య



న్యూఢిల్లీ : నీట్-యూజీ 2024 పరీక్ష పత్రం లీకేజీపై నేడు సుప్రీంకోర్టులో వాదనలు జరుగుతున్నాయి. ఈసందర్భంగా నిందితులకు మే4వ తేదీ రాత్రి గుర్తుంచుకోవాలని చెప్పారంటే. లీక్ ఆ తేదీ కంటే ముందే జరిగి ఉండొచ్చని సీజేఐ డీవై చంద్రచూడ్ అనుమానం వ్యక్తంచేశారు. అలా అయితే.. స్ట్రాంగ్ రూమ్ వాలెట్‌లో ప్రశ్నపత్రం బయటకు వచ్చిందా.. అని ప్రశ్నించారు. బిహార్ పోలీసుల దర్యాప్తు రిపోర్టును ఉటంకిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు పిటిషనర్ల పక్షాన వాదిస్తున్న న్యాయవాది నరేందర్ హుడా తన వాదనలు వినిపిస్తూ..161 వాంగ్మూలాలు పేపర్ లీక్ మే 4వ తేదీ కంటే ముందే చోటుచేసుకొందని బలంగా చెబుతున్నట్లు పేర్కొన్నారు. బిహార్ పోలీసుల రిపోర్టు ప్రకారం సంబంధిత బ్యాంకుల్లో ప్రశ్నపత్రాలను డిపాజిట్ చేయటానికి ముందే లీకైందని పేర్కొన్నారు. మే 3వ తేదీ లేదా అంతకంటే ముందే పేపర్ బయటకు వెళ్లిండొచ్చని పేర్కొన్నారు. ఇదేదో 5-10 మంది విద్యార్థుల కోసం చేసిన లీకేజీ కాదని హుడా కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. కచ్చితంగా ఓ గ్యాంగ్ ఎప్పటినుంచో ఈ పని చేస్తోందని పేర్కొన్నారు. సంజీవ్ ముఖియా, ఇతర కీలక నిందితులు అరెస్టు కాలేదనే విషయాన్ని గుర్తు చేశారు. ఒకచోట ప్రశ్నపత్రాన్ని రిక్షాలో కూడా తరలించారని ఆయన న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. ప్రస్తుతం కోర్టులో వాదనలు జరుగుతున్నాయి. నీట్-యూజీ 2024కు సంబంధించి దాఖలైన పిటిషన్లపై సోమవారం నుంచి సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్, జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్ర ధర్మాసనం విచారిస్తోంది. ఇందులో నీట్‌కు సంబంధించిన 40 పిటిషన్లు ఉన్నాయి. వీటిల్లో వివిధ రాష్ట్రాల్లోని హైకోర్టుల్లో దాఖలైన పిటిషన్లు అన్నింటిని సుప్రీంకోర్టుకు బదిలీ చేయాలన్న ఎన్‌టీఏ అభ్యర్థన కూడా ఉంది.

## బాబాయి హత్యపై ఢిల్లీలో ధర్నా ఎందుకు చేయలేదు?

### జగన్‌ను ప్రశ్నించిన షర్మిల



అమరావతి: వైకాపా అధ్యక్షుడు జగన్ హత్యా రాజకీయాలు చేశారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. సొంత చెల్లెళ్లకు ఆయన వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు. "వివేకా హంతకులతో జగన్ తిరుగుతున్నారు. బాబాయి హత్యపై ఢిల్లీలో ధర్నా ఎందుకు చేయలేదు? అసెంబ్లీలో ఉండకుండా ఏం చేస్తారు? వినుకొండ హత్య.. వ్యక్తిగతంగా జరిగింది. అది రాజకీయ హత్య కాదు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకొచ్చే బాధ్యతను సీఎం చంద్రబాబు తీసుకోవాలి. వర్షాలతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందించాలి" అని షర్మిల కోరారు.

## 50 శాతానికి పైగా అధిక వర్షపాతం నమోదు శుభసూచకం: అచ్చెన్నాయుడు



అమరావతి: ఏపీలో ఖరీఫ్ సీజన్‌కు పూర్తిస్థాయిలో సంసిద్ధమయ్యామని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. అసెంబ్లీ సమావేశాలకు ముందు వెంకటపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. 50 శాతానికి పైగా వర్షపాతం నమోదుకావడం శుభ సూచికమన్నారు. ఉపాధి హామీలో పంట కాలువల్లో పూడిక తీసేందుకు తక్షణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పంట పొలాల్లో నీటి నిల్వ తొలగింపు, తేమ ద్వారా ఆశించే తెగుళ్ల నివారణకు రైతులకు సూచనలు చేస్తున్నామన్నారు. చెరువులు, ప్రాజెక్టుల్లో నీటి సంరక్షణ చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్ కోసం 17.50 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు సిద్ధం చేయాలని ఆదేశించామన్నారు. ఇప్పటికే ప్రారంభ నిల్వలతో కలిపి 14 లక్షల టన్నులు రాష్ట్రానికి చేరుకున్నాయని తెలిపారు. మిగిలిన ఎరువులు సకాలంలో అందించేలా ఆదేశాలు ఇచ్చామని మంత్రి అచ్చెన్నా యుడు వివరించారు. వైకాపా కారణంగా ఏ శాఖ చూసినా దోపిడీనే కనిపిస్తోందని మంత్రి పార్థసారథి తెలిపారు. జగన్ చేసిన ఆర్థిక విధ్వంసం వల్లే పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టలేకపోతున్నామన్నారు. ప్రజలకు దిక్సూచిలా త్వరలోనే పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడతామని చెప్పారు.

### మా నాయకుడు గేట్లు తెరిస్తే ఒక్క ఎమ్మెల్సీ మిగలరు: పంచుమర్తి అనురాధ

శాసనమండలిలో ప్రభుత్వ బిల్లులు అడ్డుకోలేరని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ తెలిపారు. మండలిలో జగన్ వెంట వెళ్లేందుకు వైకాపా ఎమ్మెల్సీలు జంకుతున్నారని ఎద్దేవా చేశారు. తమ నాయకుడు గేట్లు తెరిస్తే వైకాపాలో ఒక్క ఎమ్మెల్సీ కూడా మిగలరని ఆమె తెలిపారు. ప్రజల్ని హింసించడం వల్లే 11 సీట్లు వచ్చాయని జగన్ గ్రహించాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య సృష్టించేందుకు ఆయన కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

## నలుగురు ప్యానల్ స్పీకర్లను పెట్టుకోవాలని సీఎం సూచించారు: స్పీకర్ అయ్యన్న



అమరావతి: ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈనెల 26 వరకు జరుగుతాయని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. బీఏసీ సమావేశం అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. "నలుగురు ప్యానల్ స్పీకర్లను పెట్టుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. రెండు బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, ఆరోగ్య వర్సిటీ పేరు మార్పు బిల్లు వీటిలో ఉంటాయి. వీటితో పాటు ప్రభుత్వం కొన్ని శ్వేతపత్రాలు ప్రవేశపెడుతుంది. వచ్చే సమావేశాల్లోపు కొత్త ఎమ్మెల్యేలకు శిక్షణ ఇస్తాం. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల భవనాలు 80 శాతం పూర్తయ్యాయి. 9 నెలల్లో అవి అందుబాటులోకి వస్తాయి" అని స్పీకర్ తెలిపారు.

## జగన్ ఇంకా తనే సీఎం అనుకుంటున్నారేమో: పవన్ కల్యాణ్



అమరావతి: ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా జగన్‌కు ఇంకా తత్వం బోధపడినట్లు లేదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. కూటమి శాసనసభ పక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ. జగన్ తీరును తీవ్రంగా తప్పుబట్టారు. నెల రోజుల్లోనే ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆక్షేపించారు. గ్రూపు తగాదాకు రాజకీయ రంగు పులిమి అవాస్తవాలు చెప్తూ కుట్రలకు తెరలేపుతున్నా రని విమర్శించారు. సభలోకి వచ్చే ముందు పోలీసులతో గొడవ, గవర్నర్ ప్రసంగానికి అడ్డు తగలమని ఎమ్మెల్యేలను రెచ్చగొట్టడం అతని అహంకార ధోరణికి నిదర్శనమన్నారు. ఎల్లకాలం అధికా రంలో కొనసాగుతామనే భ్రమ నుంచి ప్రజలు బయట పడేసినా ఇంకా తనే సీఎం అనుకుంటున్నారేమోనని ఎద్దేవా చేశారు. రాష్ట్రాభి వృద్ధి కోసం సీఎం చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకున్నా.. తాను, జనసేన పార్టీ నూటికి నూరు శాతం సహకరిస్తుందని స్పష్టం చేశారు.

## శాంతి నియామకంపైనే ఆరోపణలు.. విచారణ జరుగుతోంది: ఆనం



అమరావతి: దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్‌గా శాంతి నియామకంపైనే ఆరోపణలు ఉన్నాయని, వాటిపై విచారణ జరుగుతోందని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. అసెంబ్లీ లాబీలో చిట్ చాట్‌గా ఆయన మాట్లాడారు. ఆమె నియామకం అక్రమమని తేలితే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతి నియామకం జరిగినప్పుడు ఐపీఎస్ అధికారి పీఎస్సార్ ఆంజనేయులు ఏపీపీఎస్సీలో కీలకంగా ఉన్నారని, ఒక వేళ నియామకంలో తప్పులు జరిగితే ఆయన కూడా బాధ్యులవుతారని అన్నారు. శాఖాపరమైన విచారణ ముగిసి, తగిన ఆధారాలు సేకరించాక ఏపీపీఎస్సీని వివరణ కోరతామన్నారు. శాంతి విశాఖలో బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పుడు వివాదాస్పద చర్యలకు పాల్పడినట్లు ఫిర్యాదులు ఉన్నాయని వెల్లడించారు. ప్రేమ సమాజం, ఇతర భూముల విషయంలో ఆమెపై ఉన్న అనేక ఆరోపణలపైనా విచారణ జరుగుతోందని ఆనం తెలిపారు. విశాఖ భూదందా వివాదాల్లో శాంతితో పాటు సుభాష్ పాత్ర కూడా ఉన్నట్లు వచ్చిన ఫిర్యాదులపైనా విచారణ జరుగుతోందన్నారు. అన్ని ఆధారాలను ఏదో ఒకరోజు అసెంబ్లీ ముందుంచుతామన్నారు. పులిచింతల ప్రాజెక్టు ముంపు గ్రామాల్లో 46 ఆలయాలు పునర్నిర్మాణం చేయాల్సి ఉందని, ఇందుకు రూ.36 కోట్ల పరిహారం నిధులు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఆలయ నిర్మాణాలు జరిగితే నిధులు విడుదల అవుతాయని ఆనం స్పష్టం చేశారు.

## హారిక భౌతికకాయం తరలింపులో ఇబ్బందులు..

### స్పందించిన మంత్రి లోకేశ్



అమరావతి: అమెరికాలో రోడ్డుప్రమాదంలో తెనాలికి చెందిన పశువైద్యురాలు హారిక మృతి పట్ల ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హారిక భౌతికకాయాన్ని స్వస్థలానికి తీసుకొచ్చేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సాయం చేయాలని తెదేపా సామాజిక మాధ్యమం కార్యకర్త స్వాతిరెడ్డి 'ఎక్స్' వేదికగా మంత్రి లోకేశ్‌ను కోరారు. ఆ పోస్టుకు స్పందించిన మంత్రి.. హారిక కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆమె భౌతికకాయం త్వరగా స్వస్థలానికి తెప్పించేలా ఎన్నారై తెదేపా విభాగం కృషి చేస్తోందని వెల్లడించారు. గుంటూరు జిల్లా తెనాలి పట్టణం ఐతానగర్‌లో ఉంటున్న దేవాదాయశాఖ ఉద్యోగి జెట్టి శ్రీనివాసరావు, నాగమణి దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమార్తె హారిక (24) గతేడాది పశువైద్యురాలిగా పట్టా అందుకున్నారు. అనంతరం అమెరికాలో పశు వైద్య విభాగంలో ఎంఎస్ చేసి ఇక్కడి పాడి రైతులకు మెరుగైన సేవలు అందించాలన్న ఆలోచనతో గత ఆగస్టులో అక్కడకు వెళ్లారు. రోజు మాదిరిగానే భారత కాలమానం ప్రకారం ఆదివారం ఉదయం ఆమె తన విధులు ముగించుకుని తోటివారితో కలిసి కారులో ఇంటికి బయల్దేరారు. వీరి వాహనం వెళుతున్న ప్రధాన దారిలో ద్విచక్ర వాహనదారు ఒక్కసారిగా కిందపడటంతో కారును వెంటనే నిలిపేశారు. దాంతో వెనుక నుంచి ఒకదాని వెంట మరొకటి మొత్తం మూడు వాహనాలు హారిక కారును ఢీకొన్నాయి. ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మిగిలిన వారికి గాయాలయ్యాయి.

# జయంతి సందర్భంగా దాశరథికి ఘన నివాళి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 22 : ఎవరు కాకతి! ఎవరు రుద్రమ! ఎవరు రాయలు! ఎవరు సింగన! వెలుగు నేనే! తెలుగు నేనే! అంటూ తెలుగు భాష పై తనకున్న సాధికారతను ధైర్యంగా ప్రకటించుకున్న ఆంధ్ర కవితా సారథి దాశరధి అని రావూరి నరసింహ వర్మ తెలియజేశారు. బాపట్ల సాహితీ భారతీ ఆధ్వర్యంలో సోమవారం తేదీన బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతీ కార్యాలయంలో జరిగిన దాశరధి 99వ జయంతి సభకు సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు. దాశరధి అగ్ని ధార, రుద్రవీణ, ఆలోచనా లోచనాలు, తిమిరంతో సమరం, వంటి కావ్యాలు రచించారని వారు దాదాపు 300ల పైచిలుకు సినిమాలకు 2000లకు పైగా పాటలు రచించారని వివరించారు. సాహితి భారతి ఉపాధ్యక్షులు మర్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ దాశరథికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డుతో పాటు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు కూడా లభించిందన్నారు. వారు కళా ప్రపూర్ణ ఆంధ్ర ,ఆగ్రా ,శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల డాక్టరేట్ బిరుదులతో సత్కరింపబడ్డారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ఆస్థాన కవిగా కూడా వారు విరాజిల్లారని ప్రశంసించారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ దాశరధి ఉర్దూ మహాకవి గాలిబ్ రచించిన "దీవానా ఏ గాలిబ్" అనే కావ్యాన్ని "గాలిబ్ గీతాలు "అనే పేర తెలుగులో అనువదించారని తెలియజేశారు. దాశరధి రా రా కృష్ణయ్య ,మదిలో వీణలు మ్రోగే, మనసే కోవెలగా, పాడెద నీ నామమే గోపాలా, విరిసిన వెన్నెలవో, ఓ చెలి కోపమా, రాశాను ప్రేమలేఖలెన్నో, ఏదివిలో విరిసిన పారిజాతమో ,ఏ శుభ సమయంలో, తనివి తీరలేదే, నీలోన నన్నే నిలిపేవు నేడే వంటి అద్భుత గీతాలు రచించి తెలుగు సినీ సాహిత్యాన్ని సుసంపన్నం చేశారన్నారు. ఈ సభలో పువ్వాడ వెంకటేశ్వర్లు కస్తూరి శ్రీనివాసరావు బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి తదితరులు దాశరధి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

# సప్తగిరి గ్రామీణ బ్యాంక్ నూతన భవన ప్రారంభోత్సవం

### ముఖ్య అతిథిగా జిల్లా సప్తగిరి గ్రామీణ బ్యాంక్ చైర్మన్ ఏఎస్ఎన్ ప్రసాద్



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) జులై 22 : రామసముద్రం మండలం, చంబకూరు గ్రామపంచాయతీ కేంద్రంలో సోమవారం సప్తగిరి గ్రామీణ బ్యాంక్ నూతన భవన ప్రారంభోత్సవం కార్యక్రమం జరిగినది. ఈ నూతన భవన బ్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాల సప్తగిరి గ్రామీణ బ్యాంక్ చైర్మన్ ఏఎస్ఎన్ ప్రసాద్ పాల్గొన్నారు. ఆయనకు బ్యాంక్ సిబ్బంది దుశ్యాలవతో సన్మానం చేయడం జరిగింది.మరియు బ్యాంకునకు భవనమును కేటాయించిన కమ్మవారిపల్లి శ్రీనివాసులు నాయుడుకు కూడ సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా బ్యాంకు చైర్మన్ మాట్లాడుతూ ఈ బ్యాంకును చెంబకూరులో ప్రారంభించి సుమారు 40 సంవత్సరాలు గడుస్తున్నదని,మెరుగైన సౌకర్యం కోసం ఈ నూతన భవనమునకు బదిలీ చేయడం జరిగిందని అన్నారు. మరియు ప్రతి ఒక్కరూ బ్యాంక్ ఖాతాని కలిగి ఉండాలని, డిపాజిట్లు విరివిగా డిపాజిట్ చేయాలని అన్నారు. అత్యధికంగా అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకుల కన్నా 8.6 వడ్డీ రేటుతో ఈ బ్యాంకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మరియు ముఖ్యంగా నియోజకవర్గంలో ఎక్కడ లేని విధంగా ఈ చెంబకూరు పంచాయతీలోని సప్తగిరి గ్రామీణ బ్యాంకులో లావాదేవీలు చాలా అద్భుతంగా జరుగుతున్నాయని కొనియాడారు. మరియు ప్రతి ఒక్కరూ ఈ బ్యాంక్ లావాదేవీలు సులభతరం కోసం మొబైల్ యాప్స్ వాడాలని, అందరూ ఈ బ్యాంకు నుండి రుణాలు పొంది సకాలంలో డబ్బుని చెల్లించి బ్యాంకు ప్రయోజనాలు కాపాడాలని అన్నారు. అలాగే జిల్లా బిజెపి సీనియర్ నాయకులు క్రిష్ణమూర్తి జిల్లా సప్తగిరి గ్రామీణ బ్యాంక్ చైర్మన్ కు మెమొరాండం ఇచ్చి కేంద్రం ప్రవేశపెట్టిన కిసాన్ కార్డులు రైతులందరికీ అందజేయాలని, నాబ్ స్కీం ద్వారా రైతులకు ఆవులు,గొర్రెల స్కీమ్స్ విడుదల చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి రివిజినల్ మేనేజర్ పి ప్రకాష్ రత్నబాబు,బ్రాంచ్ మేనేజర్ జె. వినోద్, మరియు ఇతర బ్యాంక్ సిబ్బంది, ఏపీఎం సుబ్రహ్మణ్యం, సంఘమిత్రాలు, బిజెపి మండల అధ్యక్షుడు ఇంజమ్ ఆనంద్ కుమార్, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# అగ్ని ప్రమాదం పై స్పందించిన మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి



రాయల్ జర్నలిజం(రాయచోటి) జులై 22 : మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంపై రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం విజయవాడలోని తమ క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా, మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైలు దగ్ధం కావడానికి గల కారణాలు తెలుసుకొని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం సత్వర విచారణ జరిపి రెవెన్యూ రికార్డుల దగ్ధం వెనుక ఎవరి హస్తం ఉందో గుర్తించాలన్నారు. ఈ ఘటనలో వైకాపా నేతల హస్తం ఉన్నట్లు పలు అనుమానాలు ఉన్నాయన్నారు. మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలో పెద్దిరెడ్డి కుటుంబం భూ దందాలకు పాల్పడిన విషయం తెలిసిందే వారి అవినీతి అక్రమాలు వెలుగులోకి వచ్చే సమయంలో రికార్డులు దగ్ధం చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయానికి ఐఏఎస్ అధికారిని సబ్ కలెక్టర్గా నియమించడంతోనే దుండగులు ఈ దురాగతానికీ పాల్పడ్డారు. రికార్డులు దగ్ధం కావడానికి కారకులైన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది. వైకాపా నేతల భూ అక్రమాలను వెలికి తీసి గత ప్రభుత్వ పాలకులు చేసిన అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇందులో ముఖ్యంగా కీలకమైన తపాలా విభాగం, 22(ఏ) విభాగం లో రికార్డులు కాలి బూడిద అయ్యాయి. 22(ఏ) విభాగంలో గౌతమ్ తేజ్ అనే అధికారి ఆదివారం రాత్రి 11 గంటల వరకు కార్యాలయంలోనే ఉన్నట్లు తెలిసింది. ఆ తర్వాత ఘోర అగ్ని ప్రమాదం జరగడం ఆశ్చర్యంగా ఉంది. గత ప్రభుత్వంలో గౌతమ్ తేజ్ పైన అనేక ఆరోపణలు ఉన్నాయి కాబట్టే ఉద్దేశ్య పూర్వకంగా అగ్నిప్రమాదం జరిగిందనే అనుమానాలు వస్తున్నాయి. గత ఐదేళ్ల కిందట నిర్మించిన కొత్త భవనంలో మంటలు ఎలా వ్యాపించాయి.ఈ ఘటన జరిగిన వెంటనే గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పందించారు. సీఎం ఆదేశాల మేరకు నేడు డిజిపి ద్వారకా తిరుమలరావు, సిఐడి చీఫ్ ప్రత్యేక హెలికాప్టర్లో మదనపల్లికి వచ్చి వివరాలు సేకరించడం జరుగుతుంది. ఈ ఘటనను సీరియస్ గా తీసుకొని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

# సంబంధిత అర్జీదారులకు సత్వరమే న్యాయం చేయాలి: డీఆర్ఓ సత్యనారాయణ



రాయల్ జర్నలిజం (రాయచోటి) జులై 22 : ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన వినతులను వేగవంతంగా పరిష్కరించాలని డిఆర్ఓ సత్యనారాయణ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రసల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ ఓ సత్యనారాయణ మాట్లాడుతూ...ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజలను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా పరిష్కరించలేని సమస్యలను లబ్ధిదారునికి వివరిస్తూ వారికి అర్థమయ్యే విధంగా ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. స్వీకరించిన దరఖాస్తులను బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలన్నారు. పిజి ఆర్ ఎస్ కార్యక్రమంలో ఎక్కువగా భూ సమస్యలు వస్తుంటాయని భూ సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.

**ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు..**

వీరబల్లి మండలం, కే వడ్డిపల్లి గ్రామానికి చెందిన పలువురు మహిళలు తమ గ్రామంలో తీవ్ర మంచినీటి సమస్య ఉందని తాగడానికి నీరు లేక కుంటలలో ఉన్న నీరు తాగి మా గ్రామస్తులు డెంగ్యు, మలేరియా, వంటి వ్యాధులకు గురయ్యారని, కె.వడ్డేపల్లి గ్రామంలో సుమారు 200 పైచిలుకు ఇల్లు ఉన్నాయన్నారు. వెంటనే మా గ్రామానికి మంచినీటి వసతి కల్పించి సమస్య పరిష్కరించాలని పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అర్జీ సమర్పించారు. చిన్నమండెం మండలం, మల్లూరు కొత్తపల్లె కు చెందిన కే. చంద్రయ్య, నా కుమారులు కే. రిత్విక్, కే.విశ్వగిరి వీరు మదనపల్లి రోడ్డు లో ఉండే శ్రీ చైతన్య స్కూల్లో 9వ తరగతి చదువుతున్నారు. నాకు ప్రస్తుతం ఆరోగ్యం బాలేదు. ప్రైవేట్ స్కూల్లో ఫీజు కట్టలేక ఇబ్బందులు పడుతున్నాను. వీరిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు టి సి ఇప్పించాలని అర్జీ సమర్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని డిఆర్ఓ సత్యనారాయణ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామసుబ్బయ్య, ల్యాండ్ అండ్ సర్వే ఏడి జయరాజ్, డిఆర్ డిఎ పిడి సత్యనారాయణ, డిపిఓ ధనలక్ష్మి, డ్వామా పిడి మద్దిలేటి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ సురేష్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 22 : స్వాతంత్ర దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా జరపాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. స్వాతంత్ర దినోత్సవం నిర్వహణపై జిల్లా అధికారులతో స్థానిక కలెక్టరేట్లో సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు కలిసి పోలీస్ కవాతు మైదానాన్ని పరిశీలించారు. స్వాతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పంద్రాగస్టు రోజున వర్షాలు కురిసినప్పటికీ వేడుకలకు ఆటంకం లేకుండా చూసుకోవాలని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. వేడుకల నిర్వహణ కొరకు పోలీస్ కవాతు మైదానాన్ని ముస్తాబు చేయాలన్నారు. వేడుకలు ప్రారంభించే జాతీయ పతాకావిష్కరణ, పోలీస్ కవాతు నుంచి జాతీయ గీతాలాపన కార్యక్రమం వరకు చేపట్టే అన్ని అంశాలపై ఆయన క్షుణ్ణంగా సమీక్షించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. వేడుకలలో ఎలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా అభివృద్ధిని చాటి చెప్పేలా శకటాల ప్రదర్శన ఉండాలన్నారు. ప్రజా ప్రతినిధులను ఘనంగా ఆహ్వానించాలన్నారు. వేడుకలకు హాజరయ్యే ప్రేక్షకులు, చిన్నారులకు తాగు నీటి సమస్య రానివ్వరాదన్నారు. వేదిక ఏర్పాటు, అలంకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆహుతులను అలరించేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మైదాన ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధితశాఖ అధికారులను ఆయన ఆదేశించారు. స్వాతంత్ర వేడుకలు జయప్రదంగా నిర్వహించడానికి అధికారులంతా సమన్వయంతో అడుగులు ముందుకు వేయాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడీ చెప్పారు. వేడుకలు వైభవంగా జరపడానికి అన్ని విభాగాల అధికారులంతా సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డీవో జి రవీందర్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ ఆక్రమణలు, ఇసుక అక్రమ రవాణా పూర్తిగా అరికట్టాలి

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 22 : భూ ఆక్రమణలు, ఇసుక అక్రమ రవాణా పూర్తిగా అరికట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులు వినతిపత్రాల ద్వారా తమ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ ను వేడుకున్నారు. 83 అర్జీలు నమోదు అయ్యాయి. తన పరిధిలో ఉన్న వాటికి అక్కడికక్కడే ఆయన పరిష్కార మార్గం చూపారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతోనూ అప్పటికప్పుడే మాట్లాడి పరిశీలనకు ఆదేశించారు. మరికొన్నింటిని విచారించాలని సూచించారు. ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతుంటే అధికారులు పట్టించుకోకపోవడం ఏమిటని పలువురు తహసిల్దార్లను జిల్లా కలెక్టర్ మందలించారు. ఆరోపణలపై విచారించి చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ ను ఆదేశించారు. ప్రభుత్వ భూములను సంరక్షించాల్సిన బాధ్యత తహసిల్దార్ లు, ఆర్డీవోలపై ఉందన్నారు. నిర్లిప్తంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బాపట్ల జిల్లాను అభివృద్ధి చేయడానికి ప్రతిపాదించిన ప్రాజెక్టులపై అధికారులు మూడు రోజుల్లో నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. సాగర్ మాల కింద ఆక్వా పార్కు, హార్బర్లు, బాపట్ల నుంచి చీరాల వరకు టూరిజం హబ్ ఏర్పాటుపై నివేదిక ఇవ్వాలన్నారు. చిన్నగంజాం ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు ప్రతిపాదనలు పంపాలన్నారు. అలాగే చీరాలలో మెగా టెక్స్ టైల్స్ పార్కు అభివృద్ధి, రైల్వే ఓవర్ బ్రిడ్జి, రైల్వే అండర్ పాస్ ల నిర్మాణం ఏ ఏ ప్రాంతాలలో అవసరమో వాటిపై నివేదిక ఇవ్వాలన్నారు. సంబంధిత నివేదికలు స్థానిక పార్లమెంట్ సభ్యులు ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి వెళ్తాయన్నారు. పత్రికలలో ప్రచురితమయ్యే కథనాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను గుర్తించాలన్నారు. సి సి ఆర్ సి కార్డుల జారీలో అధికారులు నిర్లప్తం చేయరాదని జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు అన్నారు. తహసిల్దార్లు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు.



సమస్యలపై వచ్చే ఫిర్యాదులను పరిశీలించి వాటికి తక్షణమే పరిష్కార మార్గం చూపాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డిఓ జి రవీందర్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

### మున్సిపల్ కమీషనర్ వాసు బాబు



రాయల్ జర్నలిజ( రాయచోటి) జూలై 20 : డెంగ్యూ , మలేరియా,డయేరియాపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని మునిసిపల్ కమీషనర్ వాసుబాబు, డాక్టర్ సాయి కిర్తి మలేరియా సబ్ యూనిట్ అధికారి వై. ప్రసాద్ యాదవ్ తెలిపారు డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాలు సందర్భంగా ఈరోజు రాయచోటి ఏ పి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. హాస్టల్ పరిసర ప్రాంతాలలో నీటి నిలువలు పిచ్చి మొక్కలు లేకుండా చేసుకోవాలని ,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీటి నిల్వ ఉంచిన డ్రమ్ముల్లో, తొట్లలో లార్వాలు ప్రబలకుండా నీటిని శుద్ధి చేసుకోవాలన్నారు. కాచిన వేడి నీటిని త్రాగాలన్నారు. జ్వరము ఒళ్ళు నొప్పులు ఉన్నట్లు అనిపిస్తే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. వర్షాకాలం వస్తుందని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దోమల నుండి రక్షించుకోవడానికి దోమతెరలు తప్పకుండా వాడాలన్నారు., డైయేరియా పై జాగ్రత్తగా ఉండాలని చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు, కమీషనర్ , వైద్య సిబ్బంది స్కూల్ పరిసరాలు పరిశీలించి బ్లీచింగ్ చేయించారు . ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లత, సబ్ యూనిట్ అధికారి జయరామయ్య, మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున హెల్త్ సూపర్వైసర్ నూరజహన్, సలీమా, ఉపాధ్యాయులు, ఆశాలు పాల్గొన్నారు.

# శంకర విద్యాలయం విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 22 : గురుపూర్ణిమ సంధర్భంగా సోమవారం భావపురి బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో బాపట్ల శంకరవిద్యాలయ ప్రాంగణంలో వేదవిథ్యార్థలకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీబీ ఇదే సమయంలో 2023-24 సం.లో 10వ తరగతి, సీనియర్ ఇంటర్ పరీక్షలలో ప్రతిభావంతులైన విథ్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేయటమైనది. ఈ గురుపూర్ణిమ సంధర్భాన్ని పురస్కరించుకుని వెదుళ్ళపల్లిలోని వేదపాఠశాలలో విథ్యనభ్యసిస్తున్న వేదవిథ్యార్థులకు కూడా నోట్ పుస్తకాలు, పెన్నులు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీచేయటమైనది. ఈ కార్యక్రమంలో భావపురి బ్రాహ్మణ సమాఖ్య కార్యవర్గ సభ్యులు సోమరాజు శ్రీనివాస్, శ్రీకాంత్, కొలను మోహన్, రామారావు, హరనాథ్ శర్మ, నారాయణ, బందా బాబు, చిలకమర్తి శర్మ, భట్టు, పద్మవల్లి తదితరులు, శంకరవిద్యాలయం తరఫున బాబూ నాగేంద్ర, చలపతిరావు, భుజగేంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదిదారుల సమస్యలను సంతృప్తికర రీతిలో పరిష్కరించాలి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 22 : ఫిర్యాదిదారుల సమస్యలను సంతృప్తికర రీతిలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంను ఎస్పీ నిర్వహించారు. బాపట్ల జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన తరువాత మొట్టమొదటి సారిగా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులను ఎస్పీ స్వయంగా స్వీకరించి, వారితో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదిదారుల సమస్యలను చట్టపరిధిలో విచారించి సంతృప్తికార రీతిలో పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఇతర సమస్యలపై 38 మంది ఫిర్యాదీదారులు వారి సమస్యలను ఎస్పీకి విన్నవించుకున్నారు. 20 సంవత్సరాల క్రితం జరిగిన ప్రమాదంలో రెండు కాళ్లు చచ్చుబడి నడవలేని స్థితిలో ఉన్న అద్దంకి మండలం, సింగరకొండపాలెం గ్రామానికి చెందిన దాచేపల్లి నాగ మల్లేశ్వరి అనే దివ్యంగురాలు తన సమస్యను విన్నవించుకోవడానికి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి వచ్చినది. పోలీస్ అధికారుల ద్వారా ఆమె పరిస్థితి తెలుసుకున్న ఎస్పీ స్వయంగా దివ్యంగురాలి వద్దకు వెళ్ళి ఆమె సమస్యను అడిగి తెలుసుకొని, ఆమె ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించారు. వెంటనే సంబంధిత పోలీస్ అధికారికి స్వయంగా ఫోన్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని, త్వరిత గతిన సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్, ఇన్స్పెక్టర్ సిహెచ్.సింగయ్య, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సేవా చేయడం.. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం భగవత్ సేవ

భీమవరం జులై 22 : సేవా చేయడం ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం భగవత్ సేవతో సమానమని ఎఎంసి మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, జనసేన పట్టణ అధ్యక్షుడు చెన్నమల చంద్రశేఖర్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో భీమవరం మెంటే వారి తోటలోని ముంపు బాధితులకు 250 మందికి దాతలు రవీంద్రా కమర్షియల్స్ కార్పొరేషన్ వేగేశ్న రంగరాజు దాతృత్వంతో ఆహార పొట్లాలను అందించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ గత రెండు రోజులుగా దాతల సహకారంతో బాధితులకు ఆహార భోజనాలను అందిస్తున్నామని, మరో రెండు రోజులపాటు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎద్దు ఏసుపాదం, లయన్స్ క్లబ్ పట్టణ ఉపాధ్యక్షులు నరహరిశెట్టికృష్ణ, తోట సురేష్, రాంబాబు, వీఆర్వో అడవి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) జులై 22 : రామసముద్రం మండలం ఎల్లవా నెల్లూరు పంచాయతీ ఏ కొత్తూరు గ్రామంలో ఓ ఘటన చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు జిల్లా శ్రీనివాసులు 50 సం తండ్రి చిన్న రామప్ప త్రాగుడకు అలవాటు పడి డబ్బులు వృధా చేస్తున్నాడని అతని భార్య మంజులమ్మ గొడవ పడటంతో జీవితం పై విరక్తి చెంది శ్రీనివాసులు 22,07,2024 సోమవారం పొలం వరద ఏదో పురుగులు మందు త్రాగి ఉండటంతో గమనించిన కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో మృతి చెందాడని రామసముద్రం హెడ్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అగ్ని ప్రమాదంపై అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తాం




రాయల్ జర్నలిజం ( మదనపల్లి ) జూలై 22 : అన్నమయ్య జిల్లా, మదనపల్లి ఆర్డీవో కార్యాలయంలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదం నేపథ్యంలో రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు, సిఐడి చీఫ్ రవిశంకర్, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మరియు జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు లు సోమవారం ఆర్డీవో కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో రాష్ట్ర డిజిపి మాట్లాడుతూ. అగ్ని ప్రమాదం జరిగిన ఆర్డీవో కార్యాలయాన్ని పరిశీలించామని, ఈ అగ్గి ప్రమాదం ఆర్డీవో కార్యాలయంలో 22 (ఏ) కి సంబంధించిన విభాగంలో జరిగిందని తెలిపారు. ఆర్డీవో కార్యాలయ ఉద్యోగులు ఆదివారం రాత్రి ఎందుకు పని చేస్తున్నారు, అగ్ని ప్రమాదం జరిగిన చోట దొరికిన అగ్గిపుల్లలు, వంటి విషయాలు పలు అనుమానాలకు దారితీస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై చాలా సీరియస్ గా ఉందని, దోషులు ఎంతటి వారైనా శిక్షిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఆర్డీవో కార్యాలయంలో అగ్నిప్రమాదం ఆదివారం అర్ధరాత్రి సమయంలో జరిగిందని, ఆర్డీవో కార్యాలయంలోని 22 (ఏ) వంటి పలు సబ్జెక్టులు చూసే విభాగంలో ఈ అగ్ని ప్రమాదం జరిగిందని తెలిపారు. ఈ అగ్ని ప్రమాదంపై అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తామని తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా ఏఎస్పి రాజ్ కమల్, డిఆర్ఓ సత్యనారాయణరావు, మదనపల్లి ఆర్డిఓ హరిప్రసాద్, రాయచోటి ఆర్డీవో రంగస్వామి, రాజంపేట ఆర్డిఓ మోహన్ రావు, పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించాలి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జులై 22 : ఆగష్టు 15న జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను సమర్ధవంతంగా నిర్వహించడానికి తీసుకోవలసిన చర్యల గురించి జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి లు సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ ను పరిశీలించి వర్షపు నీరు గ్రౌండ్ లో నిలువకుండ తీసుకోవలసిన ముందస్తు చర్యల గురించి, వేదికను ఏవిధంగా అలంకరించాలి, శకటాలు ఏ వైపు నుండి గ్రౌండ్ లోకి ప్రవేశించాలి, పోలీస్ కవాతు నిర్వహించే ట్రాక్ ను మరింత సుందరంగా తీర్చిదిద్దడానికి తీసుకోవలసిన చర్యల గురించి జిల్లా అధికారులతో చర్చించి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ బి.సుబ్బారావు, బాపట్ల డిఎస్పీ సిహెచ్.మురళీకృష్ణ, డి.ఆర్.ఓ, ఆర్.డి.ఓ, ఆర్.ఐ లు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# లంక గ్రామాలలోని ప్రజలను సంరక్షించడానికి ప్రణాళిక రూపొందించుకోవాలి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జులై 22 : కృష్ణానది పరివాహక ప్రాంతాలు ముంపునకు గురైతే లంక గ్రామాలలోని ప్రజలను సంరక్షించడానికి సూక్ష్మ ప్రణాళిక రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. కృష్ణానది పరివాహక ప్రాంతాలలోకి వరద వస్తే ముంపునకు గురయ్యే గ్రామాల సంరక్షణ చర్యలపై సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. కృష్ణ నది కరకట్ట గట్లు బలోపేతంగా ఉంటే ప్రజలు క్షేమంగా ఉండొచ్చని కలెక్టర్ తెలిపారు. బలహీనంగా ఉన్న గట్లను గుర్తించాలన్నారు. మరమ్మతు చర్యలకు యుద్ధప్రాతిపదికన అంచనాలు రూపొందించాలని జల వనరుల శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. ప్రకాశం బ్యారేజీ నుంచి నాలుగు లక్షల క్యూసెక్కుల నీరు విడుదలైతే మూడు లంక గ్రామాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ఆ గ్రామాలలోని ప్రజలను తరలించడానికి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. మొదటి దశలో వృద్ధులు, గర్భిణులు, చిన్నారులను గుర్తించాలన్నారు. అవసరమైన వాహనాలు, బోట్లు, వనరులు సమకూర్చుకోవాలన్నారు. ప్రమాదవశాత్తు రహదారులు, విద్యుత్ వంటి వాటికి నష్టం వాటిల్లితే తక్షణమే పునరుద్ధరించడానికి సిద్ధంగా ఉండాలన్నారు తాగునీటి పైప్ లైన్ లు లీకేజీ లేకుండా చూసుకోవాలన్నారు. గృహాల మధ్య వరద, మరుగునీరు నిల్వలేకుండా చూడాలన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు వేగంగా చేపట్టడానికి ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఇలాంటి సమయంలో అంటువ్యాధులు ప్రభలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన వైద్య కిట్లు, ఔషధాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంభానికి ఆర్ధిక సహాయం



రాయల్ జర్నలిజం ( కర్లపాలెం ) జులై 22 : నియోజకవర్గ స్థాయిలో పేదకుటుంబాలలో ఎవరైనా మృతి చెందితే కులమతాలకు పార్టీలకు అతీతంగా మాడా వెంకట సుబ్బారావు మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థికసాయం అందించి వారికి భరోసా కల్పిస్తామని బాపట్ల నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాడా సుబ్రమణ్యం తెలియజేశారు. సోమవారం నల్లమోతు వారి పాలెం గ్రామంలో బడుగు వెంకటేశ్వర్లు మృతి చెందగా ఆ గ్రామ సర్పంచ్ మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బాపట్ల నియోజకవర్గ నాయకులు మాడా సుబ్రహ్మణ్యం మృతుని భౌతిక కాయాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించి సంతాపం ప్రకటించారు. మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. అనంతరం మృతుని కుటుంబానికి మట్టి ఖర్చులకు ఆర్థిక సాయం అందించారు. బాపట్ల నియోజకవర్గం లోని కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం గ్రామ సర్పంచ్ మాడా సుబ్రహ్మణ్యం తన తండ్రి పేరిట ఏర్పాటు చేసిన మాడా వెంకట సుబ్బారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమంల్లో భాగంగా సాయం అందిస్తున్నట్లు బాపట్ల జిల్లా వైయస్సార్సీపీ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చల్లా రామయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదగొల్లపాలెం గ్రామ సర్పంచ్ యాల్లవుల నాని, నాయకులు డి. వి.అప్పారావు, తాజుద్దీన్, సూరగాని వెంకట ఒేశ్వర్లు, కిరణ్, రాంబాబు, వీర్లంకయ్య, శివయ్య, బడుగు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 107, 108 లను వెంటనే రద్దు చేయాలి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 22 : ఇండియా కూటమి ఆంధ్రప్రదేశ్ బాపట్ల జిల్లా పార్టీల నేతలు సోమవారం బాపట్ల జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ను కలిసి నాటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆమోదించి అమలు చేసిన జీవో నెంబర్ 107 108 లను ప్రస్తుత చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వము తక్షణమే రద్దు చేసే విధముగా ప్రభుత్వానికి నివేదించ వలసిందిగా విజ్ఞాపన పత్రం సమర్పించారు. గ్రీవెన్స్ దాఖలు చేసిన అనంతరం కలెక్టరేట్ ఆవరణలో జరిగిన విలేకరుల సమావేశంలో సమాజవాది పార్టీ జిల్లా అధ్యక్షులు మేధ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలు నడప బడుటకు కావలసిన ఫండింగ్ లో 60 శాతం కేంద్ర ప్రభుత్వము 40 శాతం రాష్ట్ర ప్రభుత్వము భరిస్తున్నాయి అని తెలియజేస్తూ ప్రజల పన్నులు ద్వారా వచ్చిన ఆదాయంతో నడపబడుతున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో పై జి.ఓ ల ద్వారా ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో 50 శాతం సీట్లు సెల్ఫ్ ఫైనాన్స్ మరియు యెన్.ఆర్.ఐ కోటాల కింద లక్షలాది రూపాయలకు విక్రయించుట ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అగ్రవర్ణాల పేదలలోని మెరిటే విద్యార్థులు నష్టపోతున్నారని, కనుక వెంటనే ఆ జీవోలను రద్దుచేసి పేద మెరిట్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ బాపట్ల జిల్లా కార్యదర్శి ఉద్యమకారుడు, తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ నాడు నారా లోకేష్ యువగళం యాత్రలో మాట్లాడుతూ జీవో 107 108 లను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దుచేసి పేద మెరిట్ విద్యార్థులకు న్యాయం చేస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. సెల్ఫ్ ఫైనాన్స్ ఎన్నారై కోటాలలో మెడికల్ సీట్లను అఫీషియల్ గా 12 నుంచి 20 లక్షలకు అన ఫీషియల్ గా పెద్ద మొత్తాలకు అమ్ముకొనుట వలన పేద విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారని, వైయస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరును ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంగా మార్చటములో ఉన్న ఆసక్తిని చీకటి జీవోలు రద్దు చేయడంలో కూడా చూపించాలని డిమాండ్ చేశారు ఆమ్ ఆద్మీ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు ఆట్ల బాలాజీ రెడ్డి మాట్లాడుతూ వైద్య విద్యను డబ్బుతో ముడి పెట్టడం వలన సమాజానికి ఎంతో నష్టమని జీవోలు తక్షణమే రద్దుచేసి ఆర్థికంగా పేదవారైనా మట్టిలో మాణిక్యాలకు అవకాశాలు కల్పించి వారు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించుట ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడాలని డిమాండ్ చేశారు. సిపిఎం పట్టణ కార్యదర్శి శరత్ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన మేధావులైన విద్యార్థులకు ఈ జీవోలు అభివృద్ధి ప్రతిబంధకాలుగా మారాయని ఆవేదన వెలిబుచ్చారు. సిపిఐ సీనియర్ నాయకులు జె బి శ్రీధర్ మాట్లాడుతూ ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వము గతంలో ఇచ్చిన హామీల ప్రకారము జీవోలను రద్దుచేసి మెరిట్ విద్యార్థులకు న్యాయం చేయాలని లేని పక్షంలో ఇండియా కూటమి దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమములు చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు భీమ్ ఆర్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు వినయ్ కుమార్ మాట్లాడుతూ 107 108 జీవోలు ధనవంతులు కు మాత్రమే ఉపయోగపడుతూ పేద మెరిట్ విద్యార్థులకు మెడికల్ విద్య అందరి ద్రాక్ష గా మారిపోయే టట్లు చేశాయని తాము ఇండియా కూటమి జై భీమ్ భారత్ పార్టీలు ఈ జీవో లు రద్దు అయ్యే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధోనెపూడి రవి, వి సి కె పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు రేగుల గద్ద చంద్రశేఖర్ జై భీమ్ భారత్ బాపట్ల పార్టీ జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య సమాజవాది పార్టీ నాయకులు మోర్ల చిన వెంకటేశ్వరరావు, కాంద్రు శరత్ కుమార్, కొమ్మనబోయిన ఫణీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన అగ్నిప్రమాదం పైన సంగ్రవిచారణ జరిపించాలి

## - రాత్రి 10:30 గంటల వరకు గౌతమ్ తేజ అనే ఉద్యోగికి ఆపీస్ లో ఏమి పని?

## - షాక్ సర్క్యూట్ కాదు ఉద్దేశపూర్వకంగానే తగలబెట్టారు : సిపిఐ



రాయల్ జర్నలిజం ( కురబలకోట ) : మదనపల్లి ఆర్డీవో కార్యాలయంలో ఆదివారం రాత్రి 11:30 గంటల ప్రాంతంలో జరిగిన షాక్ సర్క్యూట్ పైన పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ సిపిఐ నాయకులు ఆర్డిఓ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ నిజంగా షాక్ సర్క్యూట్ జరిగి ఉంటే కారణంగా విలువైన ప్రభుత్వ రికార్డులు,రెవెన్యూ కోర్టులో ఉన్నటువంటి రికార్డ్స్, పూర్తిగా కాలి బూడిదయ్యాయి. దీనిపైన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా మాకు పలు అనుమానాలు ఉన్నాయి. నిజంగా షాక్ సర్క్యూటే జరిగింటే ఆర్డిఓ ఛాంబర్ ఎక్కడగాని డామేజ్ జరగలేదు,సీసీ చాంబర్ కూడా డామేజ్ జరగలేదు, కేవలం డామేజ్ జరిగింది కేవలం ఏఓ చాంబరు,సెక్షన్లులలో,రికార్డు రూములు మాత్రమే కాలిపోవడం పైన అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మదనపల్లి ప్రాంతంలో గతంలో అనేక చోట్ల ప్రభుత్వ విలువైన భూములు కబ్జాలు జరిగాయి, ఇలాంటి భూములు రెవెన్యూ కోర్టులో విచారణ జరుగుతున్న నేపథ్యంలో కోర్టులో చర్చికి వచ్చే సమయంలో కొత్త సబ్ కలెక్టర్ రావడంతో రాత్రికి రాత్రే రికార్డులను తగలబెట్టారు అనే అనుమానం వ్యక్తం అవుతోంది అన్నారు. రాత్రి పదిన్నర ప్రాంతం వరకు గౌతం తేజ అనే ప్రభుత్వ అధికారి ఇదే కార్యాలయంలో 10:30 గంటల వరకు ఉండడం,11:30 సమయంలో షార్ట్ సర్క్యూట్ జరిగింది అనడంతో రెవెన్యూ అధికారుల పైనే అనుమానాలు వస్తున్నాయన్నారు. ఎంఆర్ఓ కార్యాలయాలలో ఇలాంటి అరాచకాలు జరుగుతున్నాయని, పుంగనూరు,మదనపల్లి, తంబళ్లపల్లె నియోజకవర్గాలలో ఎంఆర్ఓ కార్యాలయాలకు ప్రత్యేక భద్రత ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈరోజు ఇలాంటి సంఘటనలు మదనపల్లి లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా కూడా జరుగుతున్నాయి. రాష్ట్రంలో ఐఏఎస్,ఐపీఎస్ అధికారుల అవినీతి వల్లనే ఇలాంటి దుర్మార్గాలు జరుగుతున్నాయని, అధికారులను మార్చకపోతే మరిన్ని ప్రభుత్వ కార్యాలయాలు కాల్చి బూడిద చేస్తారని ఆరోపణ చేశారు. మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన అగ్నప్రమాద సంఘటన పైన సమగ్రమైన విచారణ జరిపి,షాక్ సర్క్యూట్ జరిగిందా,లేక ఉద్దేశపూర్వకంగా తగలబెట్టార అనేది నిజానిజాలు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప,సాంబశివ నియోజక వర్గ కార్యదర్శి కె మురళి, మాధవ్, తిరుమల, చంద్ర, మురళి పాల్గొన్నారు.

# బుల్డోజర్, డబల్ ఇంజన్ సర్కార్ల ఇచ్చిన హామీల కొరకు పోరాటం చేయాలి




రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జూలై 22 : అన్నమయ్య జిల్లాలో గ్రామాల వారీగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పార్టీ ప్రజా సంఘాల నిర్మాణాత్మకంగా శాఖలు ఏర్పాటు చేయాలని ఆదివారం సోమవారం రెండు రోజులపాటు జరిగిన సిపిఐ అన్నమయ్య జిల్లా విస్తృత సమావేశం, కౌన్సిల్ మరియు కార్యవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య కె వి వి ప్రసాద్ లు పార్టీ ప్రజాసంఘాల నిర్మాణాత్మకమైన చర్చలు జరిపి సిపిఐ మరియు వాటి ప్రజా సంఘాలు గ్రామాల వారిగా అన్నమయ్య జిల్లాలో బలోపేతం కావాలని వారన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, కే వి వి ప్రసాద్ లు మాట్లాడుతూ 100 సంవత్సరాల శత జయంతి ఉత్సవాలు జరుపుకుంటున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పేద, బడుగు బలహీన అణగారిన వర్గాల కోసం స్వాతంత్ర ఉద్యమంలో అనేక కుట్రల కేసులకు గురై ఎంతో త్యాగనిరధితో, నిస్వార్థ సేవ చేస్తున్న పార్టీ సిపిఐ అని అలాంటి పార్టీని అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ, మండల, గ్రామ శాఖలుగా ఏర్పాటు చేసి బలోపేతం కావాలని, పార్టీ తో పాటు ప్రజా సంఘాలు కూడా నిర్మాణాత్మకంగా శాఖలు ఏర్పడాలని, అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా లక్ష మంది ప్రజల వద్దకు సిపిఐ భావజాలాన్ని తీసుకువెళ్లాలని వారు అన్నారు. ఎన్నికలలో గెలవడమే కాకుండా నీతి నిజాయితీలతో నిబద్ధత కలిగినటువంటి రాజకీయాలు చేయాలని , అలా ఉండగలగడం ఒక సిపిఐకే దక్కుతుందని అలాంటి పార్టీని విస్తృతంగా ఏర్పాటు చేయాలని వారు అన్నారు. రానున్న డిసెంబర్ 26 తేదీ నాటికి సిపిఐ పార్టీ శత వార్షికోత్సవాల సందర్భంగా పార్టీ ప్రజా సంఘాలు క్రియాశీలకంగా పటిష్ఠంగా విస్తృతంగా నిర్మాణాత్మకంగా ఏర్పాటు చేయాలని . దేశంలో పరిపాలిస్తున్న బుల్డోజర్ సర్కార్ , రాష్ట్రంలో ఏర్పడిన డబల్ ఇంజన్ సర్కార్ ఇచ్చిన హామీలు వాగ్దానాల సాధన కొరకు ప్రజలతో మమేకమై వాటితోపాటు అన్నమయ్య జిల్లా సమగ్ర అభివృద్ధి పోరాటాల నిర్వహించాలని, జిల్లాలో ఉన్నటువంటి నీటి పార్టీ నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తి కోసం, నూతన పరిశ్రమల ఏర్పాటు కొరకు పోరాటాలు నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్వేత పత్రాలు విడుదల చేయడంతోనే కాలయాపన చేస్తున్నారని రాష్ట్రంలో నెలకొన్నటువంటి అశాంతి నివారించడానికి చర్యలు చేపట్టడం లేదని నిత్యం మహిళలపై అఘాత్యాలు పెరిగిపోతున్నాయని వాటి నివారించడంలో కూడా డబల్ ఇంజన్ సర్కార్ వైఫల్యం చెందిందని వారు విమర్శించారు వీటన్నిటిపై ప్రజలతో మమేకమవుతూ పోరాటాలకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా ఈనెల 29 నుంచి 31వ తేదీ వరకు మదనపల్లిలో జరిగే ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు, దానితోపాటు పార్టీ నియోజకవర్గ ,మండల మరియు శాఖ కార్యదర్శులకు, ప్రజా సంఘాల నాయకులకు ఆగస్టు 20 నుండి 22వ తేదీ వరకు రైల్వే కోడూరు నియోజకవర్గంలో జిల్లా స్థాయి వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు , శారీరిక ద్రాడత్వం మానసిక ధైర్యం తోపాటు మతోన్మాద శక్తుల నుంచి రౌడీ మూకల నుండి ప్రజా ఉద్యమాలను ప్రజలను కాపాడుకోవడానికి జనసేవ దళ్ ఏర్పాటు కొరకు నవంబర్లో సుండుపల్లిలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివారెడ్డి అన్నమయ్య జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు సహాయ కార్యదర్శి పి మహేష్ కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప, సిద్ధిగాల్ల శ్రీనివాసులు,సాంబ, మండెం సుధీర్, మనోహర్ రెడ్డి, సుమిత్రమ్మ, మురళి విశ్వనాయక్ వెంకటేష్, జ్యోతి చిన్నయ్య, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# కవిత కోసం కేటీఆర్ తిప్పలు!



హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు ఢిల్లీలో పర్యటిస్తున్నారు. కేటీఆర్ తన ఢిల్లీ పర్యటనలో భాగంగా ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో అరెస్ట్ అయ్యి మార్చి 15వ తేదీ నుండి తీహారి జైలులో ఉన్న సోదరి కల్వకుంట్ల కవితతో ములాఖాత్ కానున్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో పీకల్లోతు కష్టాల్లో ఉన్న తీహార్ జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇటీవల అస్వస్థతకు గురయ్యారు.

**కవితతో కేటీఆర్ ములాఖాత్**

దీంతో కవిత ఆరోగ్య పరిస్థితి పైన కేటీఆర్ నేడు కవితతో మాట్లాడనున్నారు. కవితతో కేటీఆర్ ములాఖాత్ కానున్న నేపథ్యంలో కవిత ఆరోగ్య పరిస్థితితో పాటు కేసులో ఇప్పటివరకు జరిగిన కీలక వాదనలు, కవిత బెయిల్ కోసం చేస్తున్న ప్రయత్నాలపై కవితతో కేటీఆర్ చర్చించనున్నారు.

**సీబీఐ కేసులో డిఫాల్ట్ బెయిల్ పిటీషన్ పై వాదనలు**

ఇదిలా ఉంటే ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో సిబిఐ నమోదు చేసిన కేసులో తనకు డిఫాల్ట్ బెయిల్ ఇవ్వాలని కవిత దాఖలు చేసిన పిటిషన్ పైన రౌస్ అవెన్యూ కోర్టు ఈరోజు విచారణ చేపడుతుంది. ఈ కేసులో సిబిఐ దాఖలు చేసిన ఛార్జ్ షీట్ ను పరిగణనలోకి తీసుకునే దానిపైన కోర్టు విచారించనుంది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కవిత భర్త అనిల్ నేడు ఢిల్లీలో కీలకభేటీలు నిర్వహిస్తున్నారు.

**కవిత కేసు వాదిస్తున్న న్యాయవాదులతో కేటీఆర్ భేటీ**

కవిత కేసు వాదిస్తున్న న్యాయవాదులతో కూడా కేటీఆర్ భేటీ అయినట్టు సమాచారం. కవితకు బెయిల్ వచ్చే అంశం పైన న్యాయవాదులతో కేటీఆర్ చర్చించినట్టు సమాచారం. అదేవిధంగా పార్టీ ఫిరాయింపుల పైన సుప్రీంకోర్టును ఆశ్రయించాలని భావిస్తున్నట్టు ఇప్పటికే కేటీఆర్ ప్రకటించారు.

**పార్టీ ఫిరాయింపులపై సుప్రీంలో వాదించిన న్యాయవాదులతో భేటీ**

ఇదే క్రమంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై ఇతర రాష్ట్రాల్లో అనర్హత కోసం సుప్రీంకోర్టులో వాదించిన న్యాయవాదులతో భేటీ కానున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికే పార్టీ మారిన పదిమంది కోసం హైకోర్టు స్పీకర్ తో పాటు, గవర్నర్ ను కలిశారు బీఆర్ఎస్ ప్రతినిధులు. కవిత డిఫాల్ట్ బెయిల్ కేసు విచారణ అలాగే కవిత అనారోగ్యం నేపథ్యంలో కేటీఆర్ నేడు ఎమ్మెల్సీ కవితతో ములాఖాత్ కానున్నారు. దీంతో ఈరోజు కవిత కేసులో ఏం జరుగుతుంది అన్న ఉత్కంఠ చోటు చేసుకుంది.

# ప్రత్యేక హోదాపై కేంద్రం విస్పష్ట ప్రకటన: తేల్చుకోవాల్సింది చంద్రబాబే




అమరావతి : రాష్ట్రాలకు ప్రత్యేక హోదా కల్పించడంపై కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ సంకీర్ణ కూటమి ప్రభుత్వం ఓ స్పష్టమైన ప్రకటన చేసింది. నిండు లోక్‌సభలో తన వైఖరి ఏమిటనేది తేల్చి చెప్పింది. లిఖితపూరక సమాధానం ఇచ్చింది. ఎన్డీఏ సంకీర్ణ కూటమి ప్రభుత్వంలో అత్యంత కీలకమైన భాగస్వామ్య పక్షాలుగా ఉంటూ వస్తోన్న తెలుగుదేశం పార్టీ, జనతాదళ్ (యునైటెడ్)లకు నిరాశకు గురి చేసే ప్రకటన అది. సొంత లాభాలను పక్కనపెట్టి, నిఖార్సుగా రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుంటే మాత్రం ఎన్డీఏలో కొనసాగాలా? వద్దా? అనే విషయంపై తేల్చుకోవాల్సిన ఆగత్యం ఈ రెండు పార్టీలకూ ఏర్పడినట్టే. బిహార్‌కు ప్రత్యేక హోదా కల్పించే విషయంపై లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో ఝంఝార్‌పూర్‌కు చెందిన జేడీయూ సభ్యుడు రామ్‌ప్రీత్ మండల్.. ఈ అంశాన్ని లేవనెత్తారు. తమ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలంటూ పార్లమెంటరీ పార్టీ తీర్మానించిందని, ఈ అంశం కేంద్రం దృష్టికి వచ్చిందా? వస్తే.. దీన్ని నెరవేర్చడానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారంటూ లిఖితపూరక ప్రశ్నను సంధించారు. దీనిపై కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి.. లిఖితపూరక సమాధానం ఇచ్చారు. దేశంలో కొన్ని రాష్ట్రాలు గతంలో ప్రత్యేక హోదాను పొందాయని వివరించారు. వాటికి నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ద్వారా వాటికి ప్రత్యేక నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. ఏ రాష్ట్రానికైనా ప్రత్యేక హోదాను కల్పించాలంటే కొన్ని ప్రామాణికతలు ఉన్నాయని, వాటికి అనుగుణంగానే తుది నిర్ణయాన్ని తీసుకోవాల్సి ఉంటుందని పంకజ్ చౌదరి అన్నారు. అలాంటి రాష్ట్రాలను ప్రత్యేకంగా పరిగణించి.. అవి అభివృద్ధిలో ఇతర రాష్ట్రాలతో పోటీ పడేలా కేంద్రం ప్రత్యేక హోదాను ప్రకటిస్తుందని చెప్పారు. పర్వత ప్రాంతాలతో కూడుకుని ఉన్నవి, జనసాంద్రత లేదా గిరిజనుల జనాభా అధికంగా ఉండటం, పొరుగు దేశాలతో వ్యూహాత్మక సరిహద్దులను పంచుకుని ఉండటం, ఆర్థిక, మౌలిక సదుపాయాల రంగంలో అత్యంత వెనుకబడి ఉండటం.. వంటి రాష్ట్రాలకు మాత్రమే ప్రత్యేక హోదాను కల్పించేలా మార్గదర్శకాలు ఉన్నాయని పంకజ్ చౌదరి వివరించారు. బిహార్‌కు ప్రత్యేక హోదాను కల్పించాలంటూ ఆ రాష్ట్ర ప్రభుత్వం నుంచి 2012 మార్చి 30వ తేదీన ఓ నివేదిక అప్పటి ఇంటర్ మినిస్టీరియల్ గ్రూప్‌కు అందిందని పంకజ్ చౌదరి గుర్తు చేశారు. నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఈ నివేదికపై చర్చించామని పేర్కొన్నారు. బిహార్ విషయంలో ఆ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించాలనే ఎలాంటి నిర్ణయాన్నీ తీసుకోలేదని తేల్చి చెప్పారు. ఇదే నిర్ణయం ఏపీకి వర్తిస్తుందనడంలో ఎలాంటి సందేహాలు అక్కర్లేదు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుంటే- ప్రత్యేక హోదాను సాధించడానికి ఇంతకంటే అనువైన పరిస్థితులు భవిష్యత్తులో రాకపోవచ్చు. ఎందుకంటే - కేంద్రంలో ఎన్డీఏ కూటమికి ప్రస్తుతం తెలుగుదేశం, జేడీయూలు మాత్రమే ఊపిరి ఊదుతున్నాయి.

# ఐఏఎస్ కొట్టాలంటే అందగత్తెలు కావాల్సిన అవసరం లేదు..



హైదరాబాద్ : పూజా ఖేద్కర్ అనే ట్రైనీ ఐఏఎస్ అధికారిణి ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో స్మితా సబర్వాల్ చేసిన ట్వీట్ పై తీవ్ర దుమారం రేగుతోంది. దివ్యాంగులకు గౌరవం ఇవ్వాల్సిందే అంటూనే అత్యంత కీలకమైన అఖిల భారత సర్వీసులలో వారికి కోటా ఎందుకని స్మితా ప్రశ్నించారు. "డిఫరెంట్లీ ఏబుల్డ్‌కి సకల గౌరవం. వైకల్యం ఉన్న పైలట్‌ను ఎయిర్‌లైన్ నియమించుకుంటుందా? లేదా మీరు వైకల్యం ఉన్న సర్జన్‌ని విశ్వసిస్తారా. #AIS స్వభావం ఫీల్డ్-వర్క్, ఎక్కువ సమయం పన్ను విధించడం, ప్రజల మనోవేదనలను నేరుగా వినడం-దీనికి శారీరక దృఢత్వం అవసరం" అని స్మితా ట్వీట్ చేశారు. దీనిపై తీవ్ర దమారం కొనసాగుతోంది. సివిల్స్ దివ్యాంగుల కోటాపై స్మిత సబర్వాల్ చేసిన వ్యాఖ్యలపై CSB IAS అకాడమీ చీఫ్ బాలలత మండిపడ్డారు. ఐఏఎస్ కొట్టాలంటే అందగత్తెలు కావాల్సిన అవసరం లేదని చెప్పారు. దివ్యాంగుల గురించి మాట్లాడటానికి మీరెవరు అంటూ నీల దీశారు. ఇద్దరం పరీక్ష రాద్దాం. ఎవరికెక్కువ మార్కులు వస్తాయో చూద్దామా? అంటూ బాల లత సవాల్ విసిరారు. 24గంటల్లో మీ వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకోకపోతే దివ్యాంగులు ఆందోళనకు దిగుతారని హెచ్చరించారు. స్మితకు %జు% షోకాజ్ నోటీస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్ ఎన్. కరుణ కూడా స్మితా ట్వీట్ పై స్పందించారు. వైకల్యం గురించి ఐఏఎస్ ఆఫీసర్ కు అవగాహన లేకుండా మాట్లాడుతన్నారని పేర్కొన్నారు. చాలా వైకల్యాలు శక్తిసామర్థ్యాలు, తెలివితేటలపై ప్రభావం చూపవని గుర్తించాలన్నారు. దీనికి స్మితా రిప్లే ఇచ్చారు. తనకు ఉద్యోగ అవసరాల గురించి ప్రాథమిక అవగాహన ఉండాలన్నారు. శివసేన రాజ్యసభ సభ్యురాలు ప్రియాంక చతుర్వేది కూడా దీనిపై ట్వీట్ చేశారు. ఇది చాలా దయనీయమై వినహాయింపు కలిగిన అభిప్రాయమన్నారు. బ్యూరోక్రాట్లు తమ పరిమితమైన ఆలోచనలను వారి ప్రత్యేకాధికారాలను ఎలా చూపిస్తున్నారనేదానికి ఇది నిదర్శనమన్నారు. పేర్కొన్నారు.

# హోంశాఖ మంత్రి వంగలపూడి అనితపై మాజీ హోంమంత్రి వనిత ఆగ్రహం



అమరావతి : ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి వంగలపూడి అనితపై మాజీ హోంమంత్రి వనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. పశ్చిమగోదావరి జిల్లాలో వనిత మాట్లాడుతూ.. అనిత చేస్తున్న వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని తెలిపారు. తమ నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అనిత మాట్లాడుతున్న మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ దాడులు జరుగుతుంటే హోం మంత్రి ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. అనిత కూడా ఎమ్మెల్యేగా గెలిచే మంత్రి అయ్యారని చెప్పారు. చంద్రబాబు కూడా కుప్పానికి ఎమ్మెల్యేనే అని అన్నారు. పోలీసులకు స్వేచ్ఛ ఇవ్వాలని, వాళ్ల పనిని వాళ్లు చేసుకోనివ్వాలని చెప్పారు. టీడీపీ నేతలు దాడులు చేసి, తమ పార్టీ నాయకులపై కేసులు పెట్టిస్తున్నారని ఆమె ఆరోపించారు. కాగా, ఏపీలో శాంతి భద్రతల అంశంపై జగన్ ఢిల్లీకి వెళ్తే తానూ కూడా అక్కడికే వెళ్లి తేల్చుకుంటానని మంత్రి వంగలపూడి అనిత చెప్పిన విషయం తెలిసిందే. వైఎస్ వివేకానంద హత్యతో పాటు గత వైసీపీ ప్రభుత్వంలో ఏపీలో శాంతి భద్రతలు ఎలా ఉన్నాయో, ఇప్పుడు ఎలా ఉన్నాయో చర్చించేందుకు తానే వస్తానని సవాలు విసిరారు. ఈ నేపథ్యంలోనే వనిత కౌంటర్ ఇచ్చారు.

# సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 22 : ప్రస్తుత వర్షాకాలాన్ని/ సీజనల్ వ్యాదులను దృష్టిలో ఉంచుకొని, పట్టణ భద్రత మరియు శ్రేయస్సు కొరకు మనమందరం అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరియని ప్రజలందరూ ఈ క్రింది మార్గదర్శకాలను పాటించవలసిందిగా పురపాలక సంఘం కమీషనర్ వి. నిర్మల్ కుమార్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రానున్న రోజుల్లో సీజనల్ వ్యాదుల దృష్ట్యా ప్రజలకు అసౌకర్యం కలిగించకుండా పురపాలక సంఘం పరిధిలోని సచివాలయం సిబ్బంది అందరు డోర్ కలెక్షన్, తడి చెత్త, పొడి చెత్త గురించి ప్రజలలో పూర్తి అవగాహన కల్పించి పరిశుభ్రత పరిరక్షణకు భాగస్వాములను చేయాలని, రోడ్లను, వీదులను మరియు డ్రైయిన్లను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని పారిశుద్ధ్య నిర్వహణ, డ్రైనేజిల్లో పూడిక తీయడం, ఫాగింగ్ చేపట్టడం, దోమలు, కీటకాల ద్వారా వ్యాప్తి చెందే వ్యాదుల నియంత్రణకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల పట్ల పట్టణంలోని ప్రజలందరూ తమ తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొనుట ద్వారా సీజనల్ వ్యాదులకు దూరంగా ఉండువిదముగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియచేశారు. ఇప్పటికే సీజనల్ వ్యాధులు మరియు డయేరియా కేసులు అధికముగా ప్రభలుటకు అవకాశము ఉన్న దృష్ట్యా బాపట్ల పురపాలక సంఘం నందు కంట్రల్ రూమ్ ఫోన్ నెం. 9849907943 ఏర్పాటు చేసి వార్డు శానిటేషన్ %ు% ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు మరియు వార్డు హెల్త్ సెక్రటరీలకు మూడు షిఫ్టుగా (24ఞ7) టర్న్ డ్యూటీలు కేటాయించడమైనదని తద్వారా సత్వర పరిష్కార చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. మరి ముఖ్యంగా మీ మీ పరిధిలో నీరు రంగు మారటం పరశుభ్రంగా లేక పోవటం వంటివి గుర్తించినచో తక్షణమే సంబందిత సచివాలయం లేదా పురపాలక సంఘ కార్యలయమునకు సమాచారము అందచేసిన యెడల పరిష్కార చర్యల దిశగా చర్యలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రజలు తమ తమ పరిసరాలలో డ్రెయిన్లలో చెత్త చెదారం, ప్లాస్టిక్ వేయకుండా, ఆహారం కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు బయట ఆహారాలకు దూరంగా ఉండాలని వర్షాకాలంలో నీరు కలుషితం అయ్యే ప్రమాదం ఉందని ప్రతి ఒక్కరు కాచి వడపోసిన నీరు త్రాగాలని ఇందులో భాగంగా అందరు ఎ.ఎన్.యంలు ఆశా వర్కర్లు మీ మీ సచివాలయ పరిధిలో ప్రతి శుక్రవారం ఫ్రైడే - డ్రైడే వంటి కార్యక్రమాల ద్వారా నివాస గృహల్లో నిల్వ ఉంచిన నీటిలో పూల కుండీలలో దోమలు లార్వా పెరిగుట వలన వ్యాప్తి చెందే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాదుల నిర్మలన చర్యలు చేపడతారని కావున నీటిని నిల్వ ఉంచకుండా చూసుకొనవలసినదిగా మరియు పైన తెలిపిన సీజనల్ వ్యాధుల లక్షణాలు కనిపించిన యెడల సమీపంలోని హెల్త్ సెంటర్ నందు సంప్రదించవలసినదిగా కోరారు.

# మమతా ఎవరిచ్చారు నీకు ఆ అధికారం.. "బంగ్లాదేశ్" వ్యాఖ్యలపై బీజేపీ ఫైర్..



న్యూఢిల్లీ : మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఫైర్ అవుతోంది. బంగ్లాదేశ్ హింసాత్మక ఘటనల గురించి మాట్లాడుతూ, బంగ్లాదేశ్ నుంచి శరణు కోరి వచ్చే ప్రజలకు బెంగాల్ అండగా నిలుస్తుందని, వారికి ఆశ్రయం ఇస్తుందని చెప్పారు. మమతా చేసిన వ్యాఖ్యల్ని బీజేపీ తీవ్రంగా ఖండించింది. ఎన్నికల్లో గెలవడానికి పొరుగుదేశం నుంచి వచ్చే అక్రమ వలసదారుల్ని జార?ండ్ వరకు స్థిరపరిచాలని ఇండియా కూటమి చెడ్డ ప్రణాళిక అని ఆరోపించింది. పశ్చిమ బెంగాల్ బీజేపీ కో ఇంఛార్జ్ అమిత్ మాల్వియా మమతా బెనర్జీ వ్యాఖ్యలపై ఆగ్రహ వ్యక్తం చేశారు. ఇతర దేశం నుంచి వచ్చేవారికి ఆశ్రయం కల్పించే హక్కు మమతా బెనర్జీకి ఎక్కడిదని ప్రశ్నించారు. ఇమ్మిగ్రేషన్, పౌరసత్వం పూర్తిగా కేంద్రం పరిధిలోని అంశమని, ఇలాంటి విషయాల్లో రాష్ట్రాలకు ఎలాంటి అధికారాలు లేవని చెప్పారు. కోల్‌కతాలో జరిగిన ర్యాలీలో బెంగాల్ సీఎం మాట్లాడుతూ.. బంగ్లాదేశ్‌లో పెరుగుతున్న హింస నేపథ్యంలో, పొరుగు దేశం నుండి కష్టాల్లో ఉన్న ప్రజల కోసం తన రాష్ట్ర తలుపులు తెరిచి ఉంచుతానని మరియు వారికి ఆశ్రయం కల్పిస్తానని చెప్పారు. ఈ వ్యాఖ్యలపై మాల్వియా ఎక్స్ వేదికగా స్పందించారు. "భారతదేశంలో ఎవరినైనా స్వాగతించే అధికారం మమతా బెనర్జీకి ఎవరు ఇచ్చారు? ఇమ్మిగ్రేషన్ మరియు పౌరసత్వం ప్రత్యేకంగా కేంద్రం పరిధిలో అంశమని, రాష్ట్రాలకు ఎలాంటి అధికారం లేదు" అని ట్వీట్ చేశారు. బెంగాల్ నుంచి జార?ండ్ వరకు అక్రమ బంగ్లాదేశీయులను స్థిరపరచడానికి ఇండియా కూటమి దుష్ట పన్నాగమని ఆరోపించారు. ఇతర దేశాల నుంచి మత హింస నుంచి తప్పించుకుని వచ్చిన హిందూ శరణార్థులకు సీఏఏ కింద పౌరసత్వాన్ని ఇవ్వడాన్ని మమతా బెనర్జీ వ్యతిరేకిస్తున్నారని, అదే సమయంలో బంగ్లాదేశీయులను భారతదేశానికి ఆహ్వానిస్తున్నారని మాల్వియా అన్నారు. టీఎంసీకి ఓటు వేసే అక్రమ రోహింగ్యాలను రైళ్లు తగలబెట్టండి, రోడ్లు దిగ్బంధించండి, ప్రజలను చంపమని ఆమె చెబుతోందని మాల్వియా ఆరోపించారు.

# విభిన్నప్రతిభావంతులకు ప్రత్యేక పరికరాల పంపిణీ



రాయల్ జర్నలిజం (రాయచోటి) జులై 22 : అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు విభిన్న ప్రతిభావంతుల దివ్యాంగులుపరికరాలు అందజేసిన ఏ.డి అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణ కిషోర్ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం కృత్రిమ కాళ్లు, మరియు చేతులు మొదలగు పరికరములు ,(వికలాంగులకు) దివ్యాంగులకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఆర్ఓ చేతుల మీదుగా కృత్రిమ పరికరాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇవే కాకుండా ఇంకా ఎవరికైనా ఆర్టిఫిషియల్ లిమ్స్ కానీ మూగ ,చెవిటి పరికరాలు కావాలన్నా ఏడి కార్యాలయం నందు తెలియపరచాలని, తెలియజేశారు. విభిన్న ప్రతిభావంతులు అందురు పరికరాలన్నీ ,సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విభిన్న ప్రతిభావంతులు మీరు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తమను సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ అనిల్ కపూర్ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర అధ్యక్షుడు గాదె శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్, విభిన్న ప్రతిభావంతులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# మదనపల్లి ప్రమాదంపై చంద్రబాబు ఆగ్రహం



అమరావతి: అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టరేట్‌లో అగ్నిప్రమాదంపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనపై అత్యవసర విచారణకు ఆదేశించారు. వెంటనే ఘటనాస్థలికి హెలికాప్టర్‌లో వెళ్లాలని డీజీపీ ద్వారకా తిరుమలరావుకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో డీజీపీ, సీఐడీ చీఫ్ మదనపల్లెకు వెళ్లి విచారణచేపట్టారు. అగ్నిప్రమాదంలో కీలక దస్త్రాలు కాలిపోయినట్లు సమాచారం. నూతన సబ్‌కలెక్టర్ బాధ్యతలు చేపట్టడానికి కొన్ని గంటల ముందే ఈ ఘటన చోటు చేసుకోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో అగ్నిప్రమాదమా? కుట్రపూరితమా? అనే అంశంపై విచారణకు సీఎం ఆదేశించారు. ఈ ఘటనలో ఉద్దేశపూర్వకంగానే భూముల దస్త్రాలు తగులబెట్టారని ఆరోపణలు వస్తున్నాయి.

**పోలీసుల అదుపులో ఉద్యోగి**

ఆదివారం అర్ధరాత్రి మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్నిప్రమాదం జరిగింది. ఇందులో విలువైన రెవెన్యూ రికార్డులు, కంప్యూటర్లు, సామగ్రి అగ్నికి ఆహుతయ్యాయి. కార్యాలయం సిబ్బంది విషయం తెలుసుకుని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక కేంద్రం పక్కనే ఉండటంతో హుటాహుటిన అక్కడికి చేరుకుని మంటలను అదుపుచేశారు. అయితే ఈ మంటల్లో విలువైన రెవెన్యూ రికార్డులు దగ్ధమైనట్లు తెలుస్తోంది. ఇదే కార్యాలయంలో పనిచేసే గౌతమ్ అనే ఉద్యోగి కార్యాలయంలో రాత్రి 12 గంటల వరకు ఉన్నట్లు సమాచారం. అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, ఏఎస్పీ రాజ్‌కుమార్ ఘటనాస్థలికి చేరుకుని విచారణ చేపట్టారు.

**ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష**

మదనపల్లె సబ్ కలెక్టరేట్‌లో అగ్నిప్రమాదంపై సీఎం చంద్రబాబు అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సమీక్షకు సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, ఇంటెలిజెన్స్ చీఫ్ మహేశ్ చంద్ర లడ్హా హాజరయ్యారు. అగ్నిప్రమాదంలో అసైన్డ్ భూముల దస్త్రాలు దగ్ధమైనట్లు ప్రాథమిక సమాచారం. ఈ నేపథ్యంలో సీసీ ఫుటేజ్ సహా సమస్త వివరాలు బయటకు తీయాలని చంద్రబాబు ఆదేశించారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్‌తో చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు. రాత్రి 11.24 గంటలకు ప్రమాదం జరిగినట్లు ఆయనకు జిల్లా అధికారులు వివరించారు. ఘటనపై జిల్లా అధికారుల సత్వర స్పందన లేకపోవడంపై సీఎం ఆరా తీశారు.

**ఆ సమయం వరకు ఉద్యోగి ఎందుకున్నాడు?**

ఆదివారం అర్ధరాత్రి వరకు కార్యాలయంలో గౌతమ్ అనే ఉద్యోగి ఉన్నట్లు గుర్తించారు. ఆ సమయం వరకు ఉద్యోగి ఉండటానికి కారణాలు తెలుసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. ఉద్యోగి ఎందుకు వెళ్లాడు.. ఏ పని కోసం వెళ్లాడు? అనే వివరాలను అడిగారు. ఘటన జరిగిన సమయంలో విధుల్లో వీఆర్ఏ ఉన్నాడని అధికారులు వివరించారు. ఘటనాస్థలికి పోలీసు జాగిలాలు వెళ్లాయా, ఏం విచారణ చేశారని సీఎం ప్రశ్నించారు. ఫోరెన్సిక్, ఇతర ఆధారాల సేకరణ విషయంలో జాప్యంపై నిలదీశారు. ఘటన సమయంలో విద్యుత్ సరఫరా పరిస్థితిపైనా విచారణ జరపాలన్నారు. సీసీ కెమెరా దృశ్యాలు వెంటనే స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా అక్కడ సంచరించిన వ్యక్తుల వివరాలు సేకరించాలన్నారు. నేరాలు చేసి సాక్ష్యాల చెరిపేతలో ఆరితేరినోళ్లు మొన్నటి వరకు అధికారంలో ఉన్నారని ఈ సందర్భంగా సీఎం వ్యాఖ్యానించారు. గతంలో జరిగిన ఈ తరహా ఘటనలను అధికారులు మరిచిపోకూడదన్నారు. సాక్ష్యాల చెరిపివేత కోణంపై లోతుగా దర్యాప్తు జరపాలని ఆదేశించారు. ఘటనపై సమగ్ర వివరాలు తన ముందుంచాలన్నారు.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# జోరు వర్షం.. చిమ్మ చీకటి.. లోయలోకి దూసుకెళ్లిన కారు..



హైదరాబాద్: భూమ్మీద నూకలు ఉంటే చాలు.. బ్రహ్మ దేవుడు గీసిన ఆయుష్షు రేఖ బలంగా ఉంటే చాలు.నరకపు చివరి అంచులకు వెళ్లినా కూడా బతికి రావచ్చు అంటారు పెద్దలు. అలాంటిదే వీరి జీవితంలో కూడా జరిగింది. లేకపోతే వాళ్లు ఎదుర్కొన్న ప్రమాదం నుంచి బయట పడడం అంటే అంత ఆషామాషి వ్యవహారం కాదు. పైగా వారు ప్రమాదానికి గురైన ప్రాంతం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలోది. పైగా అది దట్టమైన ఆడవి. ఒక మాటలో చెప్పాలంటే సెల్ ఫోన్ సిగ్నల్ కూడా అంతంత మాత్రమే. అలాంటి చోట ప్రమాదానికి గురి కావడం.. బతికి బయట పడటం.. మామూలు విషయం కాదు. ఆ ప్రమాదం నుంచి బయటపడిన తర్వాత వారు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. తమను కాపాడిన అగ్నిమాపక, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

**ఏం జరిగిందంటే**

శనివారం అర్ధరాత్రి.. అప్పటికి సమయం రెండు గంటలు దాటింది. జోరున వర్షం కురుస్తోంది. దానికి తోడు దట్టమైన మేఘాలు.. వాతావరణంలో మార్పుల వల్ల పొగ మంచు కూడా అలముకుంది. ఈ సమయంలో ఆ రోడ్డుమీదుగా ఒక కారు వేగంగా వెళ్తోంది. సరిగ్గా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సారంగాపూర్ మండలం చించోలి (బి) గ్రామం సమీపంలో మహబూబ్ ఘాట్ లో అదుపుతప్పింది. అతివేగం వల్ల ఎడమవైపు వెళ్లాల్సిన కారు కుడివైపు మళ్ళింది. అక్కడ ఉన్న ఒక లోయలోకి దూసుకుపోయింది. కారు వేగానికి ఏకంగా 200 అడుగుల దిగువకు వెళ్ళింది. ఒక టేకు చెట్టుని ఢీ కొట్టి అక్కడే నిలిచిపోయింది.. అదే సమయంలో కారులో ఉన్న బెలూన్లు తెరుచుకోవడంతో అందులో ఉన్నవారికి ఎటువంటి గాయాలు కాలేదు. అయితే ప్రమాద తీవ్రత వల్ల ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నామో.. అందులో ప్రయాణిస్తున్న వారికి అర్థం కాలేదు. అయితే బతికి బట్ట కట్టామనే భావన మాత్రం వారిలో ఉంది. తీవ్ర భయాల మధ్య ఆ సమయంలో వారు డయల్ 100 కు ఫోన్ చేశారు. ఆ తర్వాత అద్భుతం జరిగి.. వారంతా ప్రాణాలతో బయటపడ్డారు.హైదరాబాద్ నగరానికి చెందిన అనగన మండల రాధాకృష్ణ, ఆయన భార్య వెంకట దుర్గ, కుమారుడు ప్రేమ్ సాయి కారులో మహారాష్ట్రలోని నాగ్ పూర్ బయలుదేరారు. అక్కడ వారి బంధువుల ఇంట్లో వేడుక ఉండడంతో.. దానికి హాజరయ్యేందుకు వారు కారులో ప్రయాణమయ్యారు. రాధాకృష్ణ కారు నడుపుతున్నాడు. కారు నిర్మల్ పట్టణం దాటి సుమారు పది కిలోమీటర్లు వచ్చింది. మహబూబ్ ఘాట్ పరిధిలోకి వచ్చింది. ఇదే సమయంలో అర్ధరాత్రి రెండు గంటల సమయంలో వాహనం ఒక్కసారిగా అదుపుతప్పింది. ఆ సమయంలో కారు విపరీతమైన వేగంతో ఉంది. ఫలితంగా లోయలోకి దూసుకెళ్లింది. ఈ క్రమంలో రాధాకృష్ణ కుటుంబ సభ్యులు డయల్ 100 కి ఫోన్ చేశారు.. దీంతో నిర్మల్ డిసిఆర్బి సిఐ గోపీనాథ్, సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్, డ్రైవర్ ముగ్గురు వెంటనే ఘటన స్థలానికి వెళ్లారు. కారులో ఉన్న వారంతా ప్రాణాలతో ఉన్నట్టు గుర్తించారు. వారిని పైకి తీసుకొచ్చేందుకు 101 కు ఫోన్ చేసి అగ్ని మాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో వారు కూడా తక్షణమే ఘటన స్థలానికి వచ్చారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది పెద్ద తాడు సహాయంతో రాధాకృష్ణ కుటుంబ సభ్యులను ఒక్కొక్కరిని ఘాట్ పైకి తీసుకొచ్చారు. అప్పటికి సమయం మూడు గంటల 15 నిమిషాలు అవుతోంది.

**అదే ప్రమాదానికి కారణం**

కడ్తాల్ వద్ద రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో రాధాకృష్ణ తప్పుడు అంచనా తో నిర్మల్ పట్టణం మీదుగా మహబూబ్ ఘాట్ వైపు కారు మళ్ళించారు. ఆ సమయంలో వారు జాతీయ రహదారి మీదుగా ప్రయాణం చేస్తే మహబూబ్ ఘాట్ తగిలేదికాదు.. తప్పుడు అంచనా తో కారును మళ్లించడంతో ఈ ప్రమాదం జరిగింది. చావు చివరి అంచు దాకా వెళ్లి.. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహాయంతో రాధాకృష్ణ కుటుంబ సభ్యులు బతికి బట్టకట్టారు. వాస్తవానికి ఆ ప్రమాదం జరిగిన తీవ్రతకు బతికేందుకు 0.1% కూడా బతికే అవకాశం లేదు. కానీ రాధాకృష్ణ కుటుంబ సభ్యులు అత్యంత తెలివిగా డయల్ 100 కు ఫోన్ చేయడం.. పోలీసులు స్పందించడం.. 101 కు పోలీసులు ఫోన్ చేస్తే అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకోవడం.. వంటి ఘటనలు చక చకా జరిగిపోవడంతో రాధాకృష్ణ కుటుంబ సభ్యులు పునర్జన్మ పొందారు. అయితే ఈ ఘటనపై జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క స్పందించారు. నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. సీఐ గోపీనాథ్, ఎస్సై శ్రీకాంత్, అగ్నిమాపక సిబ్బందిని అభినందించారు. త్వరలో వారిని అవార్డులకు సిఫారసు చేస్తామని ఆమె ప్రకటించారు.

# మళ్లీ వైరస్‌ల కలకలం.. నిఫా వైరస్‌తో 16 మంది మృతి



హైదరాబాద్: దేశంలో వైరస్‌లు మళ్లీ కలకలం రేపుతున్నాయి. కొవిడ్ కంటే ప్రమాదకరమైనదిగా పేర్కొనే నిఫా వైరస్ కేరళలో మరోసారి కలకలం రేపగా, గత కొన్ని రోజులుగా గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో ఛాందీపుర వైరస్ అక్యూట్ ఎన్సెఫాలిటిస్ సిండ్రోమ్(ఎఇఎస్) కేసులు ఆందోళన కలిగిస్తున్నాయి. కేరళలో మళప్పురం జిల్లాలోని పండిక్కడ్‌కు చెందిన 14ఏళ్ల బాలుడికి నిఫా వైరస్ సోకినట్లు ఆ రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ వెల్లడించారు.పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ఈ విషయాన్ని నిర్ధరించిందని, ప్రైవేటు ఆసుపత్రిలో వెంటిలేటర్‌పై ఆ బాలుడు చికిత్స పొందుతున్నట్లు పేర్కొన్నారు. బాధితుడిని కోజికోడ్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలకు తరలించనున్నట్లు తెలిపారు. అతడికి ఎవరెవరు దగ్గరగా వచ్చారన్నది ఆరా తీస్తున్నట్లు వివరించారు. ఇంతలోనే బాలుడు మృతిచెందారన్నారు. అంతర్జాతీయ నిబంధనలు పాటించి అంత్యక్రియలు నిర్వహిస్తామని వీణాజార్జ్ చెప్పారు. దీనిపై బాలుడి తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులతో జిల్లా కలెక్టర్ మాట్లాడి నిర్ణయం తీసుకుంటారని తెలిపారు.

**నిఫా..కొవిడ్ కంటే ప్రమాదకరం**

కొవిడ్‌తో పోలిస్తే నిఫా వైరస్ అత్యంత ప్రమాదకరమైంది. నిఫా వైరస్ సోకినట్లు నిర్థారించిన కొన్ని గంటల వ్యవధిలోనే బాలుడు మరణించడం ఆందోళన కలిగిస్తోంది. దీంతో నిఫా వైరస్ ఉత్పరివర్తనం చెంది.. వ్యాప్తించే సామర్థ్యాన్ని మరింత పెంచుకుని.. మరింత మందికి విస్తరిస్తుందా..? అనే భయాలు మొదలయ్యాయి. దీనికి తోడు నిఫా వైరస్‌లో మరణాల శాతం యాభైకి పైగా ఉండటం, దీనికి ప్రత్యేకమైన టీకాలు, చికిత్స లేకపోవటం ఆ భయాలను మరింత పెంచుతున్నాయి. అయితే కొవిడ్ అంత వేగంగా నిఫా వైరస్ వ్యాపించకపోవడం ఒక్కటే ఊరటనిచ్చే అంశం. రోగి నుంచి వెలువడే స్రావాల ద్వారా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. ముఖ్యంగా రక్తం, మూత్రం, ముక్కు, నోటి నుంచి వచ్చే స్రావాల్లో వైరస్ ఉంటుంది. కరోనా వైరస్ మాదిరిగా కాకుండా వ్యాధి సోకిన వ్యక్తితో.. సన్నిహితంగా మెలిగిన ప్రైమరీ కాంటాక్టు వ్యక్తులకే నిఫా వైరస్ సోకుతోంది. సామూహిక వ్యాప్తి ఇప్పటివరకు వెలుగు చూడకపోవటం ఊరటనిస్తోంది. ఇదే సమయంలో కొవిడ్ తరహాలో కాకుండా నిఫా వైరస్‌లోని ప్రోటీన్లు మెదడు, కేంద్ర నాడీకణాల్లోనే కేంద్రీకృతమవుతున్నాయి. కొవిడ్ వైరస్ తరహాలో నిఫా వైరస్ ఎగువ శ్వాసకోశంలో ప్రతిరూపకాలను తయారుచేసే అవకాశాలు తక్కువ.

**మహమ్మారిగా మారే అవకాశాలు తక్కువే**

ప్రస్తుతం నిపా వైరస్ వ్యాపిస్తున్న తీరు చూస్తే.. దీనికి మహమ్మారిగా మారే అవకాశాలు తక్కువగా ఉన్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. కాంటాక్ట్ ట్రేసింగ్, ప్రజల్లో అవగాహన, ప్రజారోగ్య చర్యలు అవసరమని సూచిస్తున్నారు. నిఫా వైరస్‌కు టీకాలను అభివృద్ధి చేసే ముందు నిఫా వైరస్ మహమ్మారిగా మారే ప్రమాదముందా అనే విషయాన్నిఅంచనా వేయాలని చెబుతున్నారు. నిపా వైరస్‌ను 1989లో మలేషియాలో తొలిసారిగా గుర్తించారు. నిఫా వైరస్ ఆతిథ్య జీవుల జాబితాలో.. పందులు, ఫ్రూట్ బ్యాట్ అనే గబ్బిలాలు, కుక్కలు, మేకలు, గొర్రెలు, పిల్లులు, గుర్రాలు ఉన్నాయి. ముఖ్యంగా ఫ్రూట్ బ్యాట్స్‌లో ఇవి సహజంగానే ఉంటాయి. అయితే వాటిపై ఎటువంటి ప్రభావం చూపించలేవు. వైరస్ ఉన్న గబ్బిలాలతో ప్రత్యక్ష లేదా పరోక్ష కాంటాక్ట్ ద్వారానే.. నిఫా వైరస్ మనుషులకు వ్యాపిస్తున్నట్లు నిపుణులు చెబుతున్నారు. వ్యాధి సోకిన గబ్బిలాల మూత్రం పండ్లు మీదకి చేరినప్పుడు.. ఆ పండ్లు, పళ్ల రసాల ద్వారా మనుషులకు వ్యాపించే ప్రమాదముందని పేర్కొంటున్నారు.

**ఆందోళన కలిగిస్తున్న చాందీపుర కేసులు**

గత కొన్ని రోజులుగా గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో చాందీపుర వైరస్ అక్యూట్ ఎన్సెఫాలిటిస్ సిండ్రోమ్ కేసులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ వ్యాధి కారణంగా గుజరాత్‌లో 16 మంది ప్రాణాలు కోల్పోయారని, మొత్తం రాష్ట్రంలో 50 చండీపురా వైరస్ కేసులు నమోదయ్యాయని గుజరాత్ ఆరోగ్య మంత్రి రుషికేష్ పటేల్ తెలిపారు. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ.. పలువురు నిపుణులతో కలిసి గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో అక్యూట్ ఎన్సెఫాలిటిస్ సిండ్రోమ్, చండీపురా వైరస్ కేసులను సమీక్షించింది. ఈ క్రమంలో గుజరాత్‌లో కనుగొనబడిన ఎఇఎస్ కేసులపై వివరణాత్మక దర్యాప్తు అవసరమని అధికారులు అన్నారు. దర్యాప్తులో గుజరాత్ రాష్ట్రానికి సహకరించేందుకు కేంద్ర బృందాన్ని రంగంలోకి దింపారు. ఈ వైరస్ సంక్రమణ పెరుగుతున్న దృష్ట్యా, ఆరోగ్య శాఖ బృందాలు మొత్తం 17,248 ఇళ్లలోని 121826 మందిని పరీక్షించాయి. దీంతోపాటు రెండు రాజస్థాన్ నుంచి, ఒకటి మధ్యప్రదేశ్ నుంచి కూడా కేసులు నమోదయ్యాయని అధికారులు చెప్పారు.

**చండీపురా వైరస్ అంటే ఏమిటి..?**

మహారాష్ట్ర నాగ్‌పూర్‌లోని చాందీపూర్ గ్రామంలో 1966లో 15 ఏళ్లలోపు పిల్లలు చనిపోవడం ప్రారంభించారు. దీంతో వైరస్ కారణంగానే ఈ మరణాలు సంభవించాయని అప్పటి వైద్యులు వెల్లడించారు. ఈ క్రమంలో అప్పటి నుంచి ఈ వైరస్‌కు చాందీపూర్ వైరస్ అని పేరు పెట్టారు. ఆ తరువాత ఈ వైరస్ 2004 నుంచి 2006, 2019 సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్‌లలో గుర్తించబడింది. చండీపురా వైరస్ అనేది ఆర్ఎన్ఏ వైరస్. ఇది ఎక్కువగా ఆడ ఫ్లెబోటోమైన్ ఫ్లై ద్వారా వ్యాపిస్తుంది. దోమలలో కనిపించే ఈడిస్ దోమ దీని వ్యాప్తికి కారణం. జూన్ 2024 ప్రారంభం నుంచి గుజరాత్‌లో 15 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో అక్యూట్ ఎన్సెఫాలిటిస్ సిండ్రోమ్ కేసులు నమోదయ్యాయి.

**చాందీపురా వైరస్ లక్షణాలు**

చాందీపురా వైరస్ కారణంగా రోగికి జ్వరం, విరేచనాల లక్షణాలు కనిపిస్తాయి.

# అమెరికాలో తెలుగు యువతి దుర్మరణం



అమరావతి : గుంటూరు జిల్లా తెనాలికి చెందిన హారిక(24) గతేడాది US వెళ్లి, యూనివర్సిటీ ఆఫ్ సెంట్రల్ ఓక్లహామాలో %మీా% చేస్తున్నారు. నిన్న వర్సిటీ నుంచి స్నేహితులతో కలిసి కారులో వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది.ఆమె ప్రయాణిస్తున్న కారు ముందు ఓ బైకర్ కిందపడటంతో డ్రైవర్ సడెన్ బ్రేక్ వేశారు. దీంతో వెనకాల నుంచి వచ్చిన 3 కార్లు హారిక వాహనాన్ని బలంగా ఢీకొట్టాయి. ప్రమాదంలో ఆమె మరణించగా.. మిగతావారికి గాయాలయ్యాయి.భారత కాలమానం ప్రకారం ఆదివారం ఉదయం ఆమె తన విధులు ముగించుకుని స్నేహితులతో కలిసి కారులో ఇంటికి బయలుదేరింది. ఇందులో ఆరుగురు ప్రయాణిస్తున్నారు. హారిక వెనుక సీటులో ఉంది. అయితే వాళ్లు వెళ్తున్న దారిలో వారి వాహనం ముందు బైక్‌పై వెళ్తున్న ఓ వ్యక్తి కిందపడిపోయాడు. దీంతో వాళ్లు కారును వెంటనే ఆపారు. వెనకాలే వేగంగా వచ్చిన రెండు, మూడు హారిక ఉన్న కారును ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. మిగతావారికి గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న హారిక తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. కూతురు మృతదేహాన్ని వీలైనంత త్వరగా తమ వద్దకు చేర్చాలని కోరుతున్నారు.

# టూరిస్టుల తాకిడి తట్టుకోలేక.. వీధుల్లో నిరసన



మాడ్రిడ్: టూరిస్టుల తాకిడిని తట్టుకోలేక స్థానికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. తమ వనరులన్నీ ఖాళీ అవుతున్నాయని గగ్గోలు పెడుతున్నారు.పర్యటకుల రాకను తగ్గించేలా విధానాల్లో మార్పులు చేయాలంటూ వేలాదిమంది నిరసన చేపట్టారు. స్పెయిన్ లోని మల్లోర్కా ప్రాంతంలో నెలకొన్న పరిస్థితి ఇది. 20వేల మంది వీధుల్లోకి వచ్చి తమ కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.స్పెయిన్‌లోని మల్లోర్కా, మెనోర్కా, ఇబిజా ద్వీపాల్లో మాస్ టూరిజాన్ని వ్యతిరేకిస్తూ ఆదివారం 80 సంస్థలు ఈ నిరసనలకు పిలుపునిచ్చాయి. ఈ అతి పర్యటకానికి పరిమితులు ఉండాలని డిమాండ్ చేశాయి. ఆ సంస్థలు ఇచ్చిన పిలుపునకు స్పందించిన వేలాది మంది స్థానికులు ఆందోళనలో పాల్గొన్నారు. ''మీ లగ్జరీ-మా కష్టాలు', 'నివాసితుల సంఖ్య 12 లక్షలు అయితే..వచ్చిన టూరిస్టుల సంఖ్య 18 మిలియన్లు', 'దారి మార్చుదాం..టూరిజంపై పరిమితులు విధిద్దాం' అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు.గత ఏడాది ఈ మూడు ప్రాంతాలకు 17.8 మిలియన్ల మంది టూరిస్టులు వచ్చారని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈ స్థాయి తాకిడితో ప్రజా సేవలు ఒత్తిడికి గురవుతున్నాయి. సహజవనరులకు నష్టం వాటిల్లుతోందనే ఆందోళన వ్యక్తమవుతోంది. మేలోనూ ఇదే విషయమై స్పెయిన్‌లో నిరసనలు జరిగాయి. టూరిజం ట్యాక్స్ విధించడం వల్ల ఈ సమస్యకు ఒక పరిష్కారం లభించొచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దానివల్ల పర్యటకుల రాక తగ్గకపోయినా, స్థానికులు ఇబ్బందిపడకుండా మెరుగైన సేవలు అందించడానికి ఉపకరించొచ్చని భావిస్తున్నారు.

# ఆహారం కావాలంటే సైనికుల లైంగిక వాంఛలు తీర్చాల్సిందే: మహిళలపై దారుణం



న్యూఢిల్లీ : అక్కడ పట్టెడన్నం తినాలన్నా మహిళలు భయానక అనుభవం చవిచూడాల్సిన పరిస్థితి. సైనికుల లైంగిక వాంఛలు తీరిస్తేనే వారికి ఆహారం లభిస్తుంది.ఆఫ్రికా దేశమైన సూడాన్ లోని ఒమ్దుర్‌మన్ పట్టణంలోని కొందరు మహిళల దుస్థితి ఇది. ది గార్డియన్ పత్రిక దీనిపై కథనం ప్రచురించింది. ఈ పట్టణంలో జరుగుతున్న అంతర్యుద్ధం వల్ల చాలామంది పారిపోగా.. దాదాపు 24 మంది మహిళలు వారి కుటుంబాలతో సహా చిక్కుకుపోయారు. ఇక్కడ ఆహారం కేవలం సైన్యం వద్ద మాత్రమే లభిస్తోంది.ఇక్కడ ఫ్యాక్టరీల్లోనే వారు అత్యధిక ఆహార నిల్వలు ఏర్పాటుచేశారు. ఇంట్లోని వృద్ధ తల్లిదండ్రులు, పిల్లలకు ఆహారం తీసుకొనేందుకు వచ్చిన మహిళలతో సైనికులు లైంగిక వాంఛలు తీర్చుకొంటున్నారు. ఈ విషయాన్ని బాధిత మహిళలే స్వయంగా మీడియాకు వెల్లడించారు.గతేడాది ఏప్రిల్ నెలలో అంతర్యుద్ధం మొదలైన తొలినాళ్ల నుంచే ఈ పరిస్థితి నెలకొంది. అప్పట్లో సైన్యం, ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ మధ్య ఘర్షణ ఈ సివిల్ వార్‌కు దారితీసింది. రెండు వర్గాలు తమను లైంగికంగా వేధిస్తున్నట్లు మహిళలు గగ్గోలు పెడుతున్నారు. అంతేకాదు.. ఖాళీ ఇళ్లల్లో మిగిలిపోయిన వస్తువులను తీసుకోవాలన్నా మహిళలు సైనికుల కోర్కెలు తీర్చాల్సిందే. ''ఇటువంటి పరిస్థితి పగవాళ్లకు కూడా వద్దు. కేవలం నా బిడ్డల ఆకలి తీర్చడానికే నేను వారు చెప్పినట్లు చేయాల్సివచ్చింది'' అని ఓ మహిళ ది గార్డియన్ పత్రిక వద్ద వాపోయింది.కొందరు సైనికులు పాడుబడిన ఇళ్ల వద్దకు మహిళలను తీసుకొచ్చి వరుసగా నుంచోపెట్టి.. నచ్చినవారిని ఎంచుకొంటున్న దృశ్యాలను తాము చాలా చూశామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 21 ఏళ్ల ఓ మహిళ సైనికులు చెప్పినట్లు చేయడానికి అంగీకరించకపోవడంతో ఆమె కాళ్లకు నిప్పుపెట్టారని స్థానికులు వివరించారు.

# ఎమ్మెల్యేల సిఫారసులతో సీఐల బదిలీలు.. సీఎం ఆగ్రహం

అమరావతి :గుంటూరు రేంజ్‌లో సీఐల బదిలీల వ్యవహారం టీడీపీలో ప్రజా ప్రతినిధుల మధ్య చిచ్చు రేపుతోంది. గత ప్రభుత్వంలో వైసీపీ కొమ్ముకాసిన ఖాకీలకు కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వంలో కూడా మంచి పోస్టింగులు దక్కడం చర్చనీయాంశమైంది.ఇది ఇంటిలిజెన్స్ వర్గాల ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు వద్దకు చేరింది. సీఐల పోస్టింగుల వ్యవహారంలో కీలకమైన ఎమ్మెల్యే తీరు పట్ల కూడా సీఎం ఆగ్రహంగా ఉన్నట్లు తెలిసింది.దిశ ప్రతినిధి, గుంటూరు: వైసీపీ ప్రభుత్వంలో ఆ పార్టీకి కొమ్ముకాసిన ఖాకీలకు కొత్త ప్రభుత్వంలో కూడా పెద్దపీట వేయడం టీడీపీ శ్రేణులను కంగుతినేలా చేస్తోంది. పైగా కొందరు సీఐలకు మంచి పోస్టులే దక్కాయి. జిల్లాలో కొందరు ఎమ్మెల్యేలు సిఫారసు లేఖలు ఇవ్వడంతోనే వారికి కీలక స్థానాలు దక్కాయని సమాచారం. పైగా వైసీపీ పాలనలో బాధలు పడ్డ పోలీసులను పట్టించుకోకపోవడం అగ్నికి ఆజ్యం పోస్తోంది. వైసీపీ పాలనలో గుంటూరు నగరంతో పాటు పలు స్టేషన్లలో పనిచేసిన సీఐకి ఓ ప్రజాప్రతినిధి సిఫారసు చేశారు. దాదాపు నాలుగేళ్లు వీఆర్‌లో ఉన్న సీఐకి తాను కోరుకున్న గతంలో పనిచేసిన స్టేషన్‌లో పోస్టింగ్ ఇవ్వాలంటూ మరో ప్రజా ప్రతినిధి సిఫార్సు చేశారు. ఇంకోచోట మూడేళ్లు వీఆర్‌లో ఉన్న సీఐకి పోస్టింగ్ కోసం లేఖ ఇచ్చారు.

**ఇష్టారాజ్యంగా ఎమ్మెల్యేల సిఫారసులు**

పల్నాడు జిల్లాలో నాలుగు రోజుల కిందట సీఐల బదిలీలు జరిగాయి. ఆ జాబితా చూసిన వారంతా అవాక్కయ్యారు. వైసీపీ హయాంలో హవా సాగించిన వారే తిరిగి తమకు కావలసిన చోట పోస్టింగులు వేయించుకున్నారు. ఎమ్మెల్యేల సిఫారసు లేఖలతోనే వీరంతా తమకు అనుకూలంగా మలచుకుంటున్నారని టీడీపీ కార్యకర్తలు, నాయకుల్లో చర్చ జరుగుతోంది. నరసరావుపేటలో వైసీపీ పాలనలో సీఐల పోస్టింగులను వేయించడంలో కీలక పాత్ర పోషించిన రియల్టర్ ఇప్పుడు కూడా సీఐల బదిలీల్లో చక్రం తిప్పినట్టు రాజకీయ, పోలీసు వర్గాల్లో చర్చ సాగుతోంది. అదే విధంగా గుంటూరు జిల్లాలో మాజీ ఎమ్మెల్యే సిఫారసుతో ఓ సీఐ నియామకం జరిగింది. ఇలా కొందరు ఖాకీలు ఎవరి దారిలో వారు టీడీపీ ఎమ్మెల్యేల సిఫారసు లేఖలు తీసుకుంటున్నారు. ఎమ్మెల్యేలు కూడా ఎవరిని సిఫారసు చేస్తున్నామో ఆరా తీయకుండా ఇష్టారాజ్యంగా లేఖలు ఇస్తున్నారు.




**బాధిత ఖాకీలు ఎందరో..**

మూడు నాలుగేళ్ల పాటు పాటు వీఆర్‌లో ఉండి పోస్టింగులు, జీతాలు లేకుండా గడిపిన సీఐల బాధ వర్ణనాతీతం. వైసీపీ పాలనలో పోస్టింగులు, పదోన్నతులు లేక ఏళ్ల తరబడి లూపు లైనులో ఉండి రిటైరు అయిన పోలీసు అధికారులూ ఉన్నారు. వైఎస్ వివేకానందరెడ్డిది హత్య అని తొలిసారిగా ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చిన ఓ డీఎస్పీ స్థాయి అధికారి సరైన పోస్టింగ్ ఇవ్వకుండా, పదోన్నతి కల్పించకుండా చేశారు. సదరు అధికారి గత నెలలో రిటైర్ అయ్యారు. ఓ సివిల్ డీఎస్పీ ఐదేళ్ల పాటు పీటీసీ, బెటాలియన్ వింగ్‌లోనే పనిచేశారు. ఆయనకు అదనపు ఎస్పీగా కూడా పదోన్నతి రాలేదు. వివేకానందరెడ్డిది హత్య అని గుర్తించి నందుకు ఆయన ఐదేళ్లు పరోక్షంగా శిక్ష అనుభవించారు. రిటైరైన ఏబీ వెంకటేశ్వరరావుపై ప్రభుత్వ తీరు మనకు తెలిసిందే..!

**సీఐల పోస్టింగుల వ్యవహారం సీఎం దృష్టికి..**

గత శుక్రవారం వినుకొండకు వచ్చిన జగన్, బాబు పాలనను దుమ్మెత్తి పోస్తూ పోలీసు యంత్రాంగాన్ని విమర్శించారు. ఆ సమయంలో పలువురు సీఐల వ్యవహార శైలిపై టీడీపీ శ్రేణుల్లో చర్చ జరిగింది. ఏ ప్రభుత్వంలో అయినా లాబీయింగ్ చేసే సీఐలు, వారికి వత్తాసు పలికే నాయకులు ఉంటే ఎవడైనా విమర్శిస్తాడని చర్చించుకున్నారు. ఈ విషయం ఇంటిలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. సీఐల బదిలీల వ్యవహారంపై ఆరా తీశాయి. ఓ సమగ్ర నివేదిక ఇవ్వటంతో గుంటూరు రేంజిలో సీఐల బదిలీల వివాదం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు చేరింది.

## Two held for multiple mobile phone thefts at construction sites in Kandivali

The Kandivali Police in Mumbai nabbed two suspects for their alleged involvement in stealing mobile phones from construction sites. Their arrests come after a recent surge in mobile theft incidents in the Kandivali area, an official said.The duo were identified as Vikram Bhosle and Bunty Surendra Bhosle. Following their arrests, the police recovered several stolen mobile phones.According to the police, during a routine patrolling, a team led by Senior Inspector Dnyaneshwar Ganore, including Deputy Inspector Deepak Patil, Narayan Khade, Jaibhaye, Jogalpure, Navlu, Vairal, Gawli, Mhatre, and Rane, noticed Vikram and Bunty acting suspiciously in Mahaveer Nagar of the area."Upon detaining them and inspecting a bag they were carrying, the police found as many as 30 stolen mobile phones," an official said.Mumbai housing dilemma: To buy or rent? Expert advice insideVikram, originally from Amravati, and Bunty, a resident of Wardha, migrated to Mumbai between March and June in search of employment opportunities. During the day, they engage in drain cleaning or other cleaning jobs, while at night, they targeted construction sites in the suburbs, the official said.It is suspected that they used to steal the mobile phones from sleeping workers and security guards

## India making its own bullet trains that will run at speed of 250 km per hour

India will soon see home-built bullet trains chugging on various routes. Interestingly, India-built bullet trains, work on which has already begun, will be faster than any of the trains which are currently being plied by the Indian Railways.A report by Economic Times quoted a top government official saying that India made bullet train will run at the speed of over 250 kilometres per hour (kmph).The speed of home-built bullet trains in India will be similar to high-speed trains in various parts of the globe which ply at over 250 kmph including the French TGV and the Japanese Shinkansen.

**Where India-made built trains are being built?**

As per the report, the designs are being prepared at the Indian Railways' Integral Coach Factory (ICF) in Chennai."It is being built on the Vande Bharat platform that can already clock a maximum speed of 220 kmph," the official further said.For the unversed, ICF builds the indigenously developed Vande Bharat trains.



**On which routes will India-built bullet trains run?**

The made-in-India bullet trains will ply on the north, south, east corridors that were announced on Sunday (April 14) by Prime Minister Narendra Modi, while releasing the BJP's manifesto for Lok Sabha polls 2024.PM Modi promised three more bullet train corridors in the country and also said that the work on the first corridor, which will connect Ahmedabad to Mumbai, is almost complete, adding that the survey work for three more corridors will begin soon."The new corridors will be using more Indian tech and domestic manufacturing," the report quoted the government official as saying.At present, the bullet trains being built to ply between Gujarat's Ahmedabad to Maharashtra's Mumbai are relying on Japanese technology. The Shinkansen E5 series bullet trains, which India will deploy on this route, can hit 320 kmph.The official further said the focus till now has been on improving the speed of Indian Railways trains."The (proposed) variant Vande Bharat trains can now reach from zero to 100 kmph in 52 seconds while the existing bullet trains do this in 54 seconds," he added.Addressing News18 Rising Bharat Summit 2024 in March, Railways Minister Ashwini Vaishnaw had said that India's first Bullet Train will be ready in 2026, will run in one section from Surat to Bilimora in Gujarat.The Centre is working on the 508-km-long Mumbai-Ahmedabad HSR (highspeed rail) project that will initially cover Surat-Bilimora in Gujarat, and the full stretch is expected to be completed in 2028, he further said.

## Modi 3.0 mega plan for Railways, plans investment of Rs 10-12 lakh crore

Indian Railways is ready with a 100-day plan post-elections 2024. It includes a focus on various passenger-friendly measures, like a 24-hour ticket refund scheme, a comprehensive super App for various railways facilities, three economic corridors and sleeper Vande Bharat trains..The new ticket refund scheme will ensure refunds within 24 hours and will replace the current three days to one-week refund process.Railways will launch a comprehensive 'super App', it will have all railways-related facilities from booking and cancelling tickets to live tracking of trains and for bookings for foods in trains.The 100-day agenda of the new government for Railways also includes, an insurance scheme for all rail passengers called "PM Rail Yatri Bima Yojana".The modernization plan of railways includes an investment of Rs 10 to 12 lakh crore over the next five years for transforming Railways with modern world-class facilities.Vande Bharat trains will be introduced across India in three categories, Vande metro on routes of less than 100 kms, Vande chair car on 100 to 550 kms routes and Vande Sleeper for routes of over 550 kms.Currently, Vande Bharat trains are running on nearly 50 routes across India.The Ahmedabad-Mumbai bullet train will be operationalized by April 2029 and the feasibility study will be done for three



more bullet train projects in North, South and East India.The Railways have planned for three economic corridors spanning over 40,000 kms, with an investment of over Rs 10 lakh crore.Over 1,300 railways stations will be modernized with private participation. The transformed stations will have world-class amenities like shopping malls and airport-like waiting lounges.Metro networks will be expanded in more urban cities. Currently, metro is working or work initiated in 20 urban cities.More high-frequency trains like the RAPID rail are planned, and the one between Delhi and Meerut is partially launched.In a meeting chaired by the cabinet secretary held on Friday, where different ministries and departments of the government presented their 100-day agenda after the formation of the new government.

## 'India will be completely Naxal-free': Amit Shah after 29 Naxals killed in Chhattisgarh

Union home minister Amit Shah on Tuesday congratulated the security forces after 29 Naxals were gunned down in Chhattisgarh's Kanker."Today, a large number of Naxalites have been killed in the operation of security forces in Chhattisgarh.I congratulate all the security personnel who made this operation successful with their bravery and wish for the speedy recovery of the brave policemen who have been injured," the minister wrote on 'X' in Hindi.Shah said that Naxalism has been confined to a small area due to the offensive policy of the government and the efforts of security forces. He said that soon Chhattisgarh and entire India will be completely Naxal-free."Under the leadership of Prime Minister Shri @narendramodi ji, we are determined to free the country from the scourge of Naxalism," Shah said.The gunbattle between the Naxals and security forces took place in a forest near Binagunda village under Chhotebethiya police station area of Kanker. A joint team of the Border Security Force (BSF) and the District Reserve Guard (DRG) was out on an anti-Naxal operation."While the operation was still under progress, the



BSF team came under fire from CPI Maoist cadres, and BSF troops effectively retaliated against them. During the encounter, one BSF personnel sustained bullet injury on his leg and is out of danger after being evacuated," the BSF said in a statement after the encounter.Till now, 68 Naxals have been killed since December 2023 in seperate encounters with security forces in Bastar region, comprising seven districts including Kanker.Voting in the Naxalite-hit Bastar Lok Sabha seat will take place on April 19 in the first phase, while the Kanker constituency, part of the Bastar region, will vote in the second round of general elections on April 26. The counting of votes will take place on June 4.

## "Will Finish Lawrence Bishnoi": Eknath Shinde After Meeting Salman Khan



Maharashtra Chief Minister Eknath Shinde met actor Salman Khan this afternoon days after shots were fired outside the actor's home in Mumbai's Bandra.Security around the actor's home was tightened as the Chief Minister arrived.Mr Khan stepped out to greet the Chief Minister and escorted him into his home, where Mr Shinde met and shook hands with the actor's father, noted screenplay writer Salim Khan, politician Baba Siddiqui and his son Zeeshan."The government is with you, I have told Salman Khan. Both the accused have been arrested. They will be interrogated. We will get to the root of the case. Nobody will be spared. Nobody should targeted this way," Eknath Shinde told reporters outside the actor's home."No gang or gang war will be allowed. We won't allow this to happen. We will finish (Lawrence) Bishnoi," he added.On Sunday at around 5 am, two men came on a bike and fired four rounds outside Bandra's Galaxy Apartments, where the actor lives with his family.The men, who were arrested today, had come with backpacks and wore caps, CCTV cameras installed in the area showed. They were seen firing toward the actor's home. One of the suspects donned a white t-shirt paired with a black jacket and denim pants, while the other was attired in a red t-shirt with denim pants.The two, police sources said, are members of a gang led by notorious gangster Lawrence Bishnoi, who is currently in Tihar Jail for in cases of several high-profile murders, including that of singer-politician Sidhu Moose Wala and Rajput leader and Karni Sena chief Sukhdev Singh Gogamedi.Earlier, the Chief Minister had spoken to the actor over the phone on the day of the incident. He had also spoken with the Mumbai Police Commissioner and suggested increasing the actor's security.Since November 2022, Salman Khan's security has been elevated to Y-Plus over threats from gangsters Lawrence Bishnoi and Goldy Brar. The actor is also authorised to carry a personal firearm and has an armoured vehicle for added protection.

## Election Commission issues notice to BRS chief KCR for derogatory remarks on Congress



Hyderabad: The Election Commission issued a notice to Bharat Rashtra Samithi (BRS) chief and ex-CM K Chandrasekhar Rao for his alleged vulgar, derogatory, objectionable allegations against the Congress Party at a press conference in Rajanna Siricilla district on April 5.Acting on the complaint of G Niranjan, Sr Vice-President, Telangana Pradesh Congress Committee, the ECI said that his remarks were in violation of Model Code of Conduct (MCC) and asked KCR to submit his reply by 11 am on April 18.The panel also stated that if there is no reply in the stipulated time, appropriate action will be taken. It also stated that KCR had been given warnings earlier for his inappropriate use of language in 2019, 2023.The notice further stated that unverified allegation and derogatory remarks made by KCR pose a risk of maligning the image of opposition party/leader and disturb the level playing field in the ongoing election process in the state.On Tuesday, the ECI listed actions taken by them since Model Code of Conduct came into effect on March 16, 2024 to maintain a level playing field between candidates.Telangana will go to polls on May 13 and votes will be counted on June 4.

# Haryana Bus Accident: 4 Member Panel Formed - Top Developments

The Haryana government has formed a four-member panel to probe the school bus crash that killed six children and left around 20 injured on Thursday.The bus carrying 40 students crashed into a tree and overturned near Unhani village in Kanina Haryana's Mahendragarh. The cops have arrested three people including the principal and the driver who was allegedly drunk.State Education Minister Seema Trikha, who visited the injured students at hospitals, said a showcause notice has been issued to the private school to explain why it was open despite it being a holiday on account of Eid.The incident occurred near Unhani village in Kanina around 8.30 am when the bus was carrying around 40 children - from primary to secondary classes - to the G L Public School.Dharmender was driving rashly due to which he lost control of the bus, which rammed into a tree and overturned, police said, citing reports."Six children have died in the incident and around 20 are injured," Mahendragarh Superintendent of Police Arsh Verma told PTI over the phone.Police said the driver was caught from the accident site and his medical examination confirmed he was under the influence of alcohol. The police have also arrested school principal Deepti and one more school official whose name is Hoshiar Singh.The heart-breaking scenes at the accident site moved one an all. Some of the students lay motionless in a pool of blood, while others, writhing in pain, cried for help. Some passersby rushed to help, and pulled out the children from the severely damaged bus.An injured student told reporters that the driver was driving at a high speed when he lost control of the vehicle resulting in the crash. "The driver appeared to be drunk," he said.Mahendragarh Deputy Commissioner Monika Gupta said the private school was open on Eid and the district education officer has sent a proposal to the state government for cancelling its recognition.Transport Minister Aseem Goel said the state government has ordered a probe into the incident following the registration of an FIR. He also directed officials to check the fitness of all school buses.He said the bus was fined recently as it did not have certain documents and the fact that it was still being used was a clear lapse on the part of the school authorities. President Droupadi Murmu said the death of schoolchildren was heart-rending. Prime Minister Narendra Modi said it was extremely painful."My condolences are with all the families who have lost their children in this accident. Along with this, I wish speedy recovery to the injured children. Under the supervision of the state government, the local administration is engaged in providing all possible help to the victims and their families," Modi posted on X in Hindi.Police said the school was functioning on a holiday in violation of rules. Besides, the school authorities had been informed about the bus driver's drinking habit. Some parents brought it to the school's notice even on Thursday that Dharmender was under the influence of alcohol, officials said.They said an assistant secretary in the office of district-transport-cum-secretary, Mahendragarh, was also suspended after it came to light that the bus lacked certain documentation. The Additional Transport Commissioner (Road Safety) has been directed to conduct a detailed inquiry into the reasons for the accident and find out those responsible, said the officials.Union Home Minister Amit Shah, BJP chief J P Nadda, Haryana Governor Bandaru Dattatreya, Chief Minister Nayab Singh Saini, Congress leaders Rahul Gandhi, Bhupinder Singh Hooda and Randeep Singh Surjewala expressed grief over the accident.A doctor at a hospital near the accident site, where the 20 injured children were taken to, told reporters that four of them were brought dead and one, who was put on ventilator support, succumbed to injuries.After preliminary treatment, the injured students were taken to government hospitals and other centres including in the adjoining Rewari district, said officials.In a post in Hindi on X, Chief Minister Saini said, "Deeply saddened by the accident of a school bus in Kanina, Mahendragarh. My condolences are with the bereaved families who have lost their innocent children. I wish speedy recovery to all the injured. The local administration was taking care of the injured." Bhupinder Singh Hooda also raised question how the school was functioning on Eid.

# Nepal Investment Summit 2024: Ambassadors Call For Indian Business Participation

An "Industry Outreach Meet" was convened in New Delhi on April 11, 2024, by the Embassy of Nepal in India and PHDCCI India-Nepal Centre, ahead of the forthcomingNepal Investment Summit 2024, to attract substantial participation from the Indian industry.Detailed presentations about promising investment opportunities in Nepal were delivered by Amb Dr Shankar Prasad Sharma, Nepal's Ambassador to India, and Sushil Bhatta, CEO of Investment Board Nepal.

Nepal Investment Summit 2024

The program witnessed overwhelming participation from leading industry captains and government decision-makers, reflecting significant interest in Nepal as a preferred investment destination from India.

Nepal Investment Summit 2024 - Key Highlights

Engagement with Key Decision-Makers: Meetings will be held with high-level government officials, influential business executives, and representatives from global finance institutions.Exploration of Diverse Investment Opportunities: Attractive projects in Hydropower, Tourism, Agriculture, Manufacturing, Urban Development, and other sectors will be showcased.Insight into Nepal's Transformation: Recent policy reforms and infrastructural advancements making Nepal an attractive investment destination will be highlighted.Establishment of Synergetic Partnerships: Networking opportunities with public agencies, foreign investors, local businesses, and international development partners will be facilitated.UNESCO Awards Celebrate Heritage Conservation Success in India, China, NepalDuring the industry meet, it was emphasized by Amb Dr Shankar Prasad Sharma, Nepal's Ambassador to India, that Nepal is seen as a naturally preferred investment destination by Indian businesses, and theNepal Investment Summit 2024provides an opportunity to discuss investment and reinvestment plans and convert big business ideas into action on the ground.The Government of Nepal's unwavering commitments to simplifying business procedures and providing support to businesses are expected to encourage both existing and prospective business houses in Nepal, with Indian businesses invited to explore and participate in Nepal's industrial aspirations.In his detailed presentation during the industry meet, reflections were shared by Sushil Bhatta, CEO of Investment Board Nepal, indicating that with partnerships like the India-Nepal Centre (PHDCCI) and other leading Indian industry umbrella organizations, there is hope for overwhelming participation from the Indian industry at the Nepal Investment Summit 2024.Investment Board Nepal is looking forward to welcoming Indian industry captains with a keen interest in exploring Nepal as an emerging investment destination on a global scale.The meeting was addressed by various dignitaries, including Amb Manjeev Singh Puri, Amb Ranjit Rae, Anil Khaitan, Ajay Poddar, Kamlesh Jain, Anukool Bhatnagar, Atul K Thakur, Bishal Thapa, Dushyant Thakor, Satya Narayanan R, Sujatha Kshirsagar, Deepak Saigal, and Dr Kazem Samandari.

# Annamalai Will Win Coimbatore Constituency



Telugu actor and TDP leader Nara Rohit on Thursday campaigned for BJP's K Annamalai in Coimbatore ahead of the seven-phased general elections.Nara Lokesh took part in a joint roadshow with Tamil Nadu BJP Chief Annamalai as the TDP is now part of the NDA again.Lauding the BJP's emerging figure in Tamil Nadu and the South, TDP general secretary Lokesh said that Annamalai is a dynamic and dedicated young leader. He highlighted Annamalai's grasp of state issues demonstrated during his recent 'En Mann En Makkal' (foot march), emphasizing his dedication to understanding people's concerns.Poll Predictions: Will BJP's Annamalai Win Coimbatore Seat? Here's What ETG Survey Says"Annamalai is a rising, young leader. He has shown a deep and clear understanding of the people's issues and is also committed to upholding their interests. He willingly entered the fray (for the Lok Sabha) from a tough seat (Coimbatore). I am certain that he is going to win this constituency. He left his job as an IPS officer to be in the service of the people of Tamil Nadu. I am sure the people of Tamil Nadu will reciprocate his commitment to their welfare by sending him to the Lok Sabha," ANI quoted Lokesh as saying.The voting for 39 Lok Sabha seats in Tamil Nadu is set to take place in the first phase of the general elections on April 19. The counting of votes will be held on June 4."I am here in Tamil Nadu to support my friend Annamalai. We exchanged a lot of views and ideas on how to take our respective states forward. For a strong nation, we need to build strong states. Tamil Nadu and Andhra Pradesh will together contribute to a strong and assertive country," he added.Lokesh said that the NDA will emerge victorious in the upcoming polls. Lokesh added, "The NDA is well on its way to forming the next government at the Centre. There is no doubt that our alliance will go well over 400 in the Lok Sabha elections."

# Tamil Nadu Weather Alert: Rains Expected In 13 Districts, Chennai To Stay Dry



In a major relief to the people of Tamil Nadu from the heat, 13 districts are predicted to get good rains in the next four to five days.On his social media page 'Tamil Nadu Weatherman', weather blogger R Pradeep John said that there is "good news" for Tamil Nadu, Kerala and Karnataka.He wrote, "Good News for Delta, South Tamil Nadu, West Tamil Nadu, Kerala, Coastal and Interior Karnataka, Parts of Interior Tamil Nadu. Thanks to elongated trough and easterlies, there will be good rains in the next 4-5 days."

**Tamil Nadu Weather Alert:** Light Rain In 1-2 Places; Chennai Unlikely To Get Relief From Heat Today According to him, the districts that are likely to get good rains are: Thoothukudi, Ramanatha puram, Nellai, Kanyakumari, Thenkasi, Virudhunagar, Theni, Kodaikanal, Valparai, Nilgiris, Madurai, Sivagangai, Pudukottai.However, the dry spell is predicted to continue in Chennai. He said, "Chennai would be dry but thanks to easterlies, temperature will be in check." He also mentioned that "there will be hit or miss rains" for one or two days.

What RMD Says?

The Regional Meteorological Department has predicted light to moderate rain in a few places with thunderstorms and lightning at one or two places in South Tamil Nadu on Friday. "It has also forecasted that the sky condition in Chennai is likely to be partly cloudy, with the maximum temperature expected to reach 35°C and the minimum temperature likely to be 26-27°C."On Thursday, the RMD said that the peak temperature soared to a scorching 41.8°C (+4.7°C) in Tirupattur, with Salem close behind at 40.1°C (+2.3°C) on Wednesday. Across the plains of interior Tamil Nadu, temperatures ranged from 37°C to 40°C. Coastal regions experienced milder conditions, with temperatures ranging from 33°C to 37°C, while the hills remained relatively cooler at 21°C to 31°C, although some pockets saw temperatures significantly above normal.Chennai saw typical maximum temperatures, with MBK recording 35.5°C and NBK at 34.4°C.

# 30-Year-Old Man Commits Suicide By Jumping From Nayandahalli Flyover



In a heart-wrenching turn of events, a temporary worker associated with the Karnataka Power Transmission Corporation Limited (KPTCL) ended his life by jumping from the Nayandahalli Flyover.The deceased, identified as Naveen Kumar, aged 30, took this extreme step on Friday morning at approximately 8:20 am.Naveen, who had recently celebrated four months of marriage, parked his bike on the flyover before taking the fateful leap. The motives behind his decision remain unclear, leaving his family and friends in shock and disbelief.Kumar, a resident of Jnanabharati, had been employed on a contract basis at the Karnataka Pow er Factory for the last three mon ths.According to reports, Kumar was struggling wit h personal issues and had allegedly consumed drugs before the tragic incident. He left home in the morning, presumably for work. Upon learning of the sit uation, Byatar ayanpur police responded promptly. Despite their best efforts, Kumar could not be revived and was declared deceased at the scene.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

రాయల్ సినిమా

Dolby ATMOS

రాయల్ స్పోర్ట్స్

# త్రివిక్రమ్ సినిమాకు దారేది!



టాలీవుడ్ స్టార్ డైరెక్టర్లలో త్రివిక్రమ్ శ్రీనివాస్ ఒకరు. రచయితగా కెరీర్ ప్రారంభించిన ఆయన, దర్శకుడిగానూ తన ప్రతిభను చాటుకున్నారు. ఎక్కువగా స్టార్ హీరోలతోనే సినిమాలు తీస్తూ, ఎన్నో బ్లాక్ బస్టర్ విజయాలు అందుకున్నారు. అయితే ఇటీవల కాలంలో త్రివిక్రమ్ మరీ స్లోగా సినిమాలు తెరకెక్కిస్తున్నారు. గత ఆరేళ్లలో ఆయన్నుంచి మూడు చిత్రాలు మాత్రమే వచ్చాయి. 'గుంటూరు కారం' వచ్చి ఆరు నెలలు దాటిపోయినా, నెక్స్ట్ ప్రాజెక్ట్ ఎప్పుడు సెట్స్ మీదకు వెళ్తుందనేది క్లారిటీ రావడం లేదు. నిజానికి గతేడాది జులైలోనే డైనమిక్ కాంబో ఈజ్ బ్యాక్ అంటూ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, త్రివిక్రమ్ కలయికలో ఓ భారీ ప్రాజెక్ట్ కు అనౌన్స్ మెంట్ వచ్చింది. అయితే 'పుష్ప 2' ఇంకా సెట్స్ మీద ఉండటం, సూపర్ స్టార్ మహేశ్ బాబుతో త్రివిక్రమ్ శ్రీనివాస్ చేసిన 'గుంటూరు కారం' సినిమా ఆశించిన స్థాయిలో ఆడకపోవడంతో బన్నీతో సినిమా ఉంటుందో లేదో అనే అనుమానాలు వ్యక్తం అయ్యాయి. అయితే వీరిద్దరి కాంబినేషన్ లో కచ్చితంగా మూవీ ఉంటుందని నిర్మాత బన్నీ వాస్ స్పష్టం చేసారు. కానీ ఇది ఎప్పుడు పట్టాలెక్కుతుందనేదే తెలియడం లేదు. దీనికి తోడు ఇప్పుడు కొత్తగా పవన్ కళ్యాణ్ సినిమాలను పూర్తి చేసే వరకు త్రివిక్రమ్ తదుపరి ప్రాజెక్ట్ పై దృష్టి పెట్టే అవకాశం లేదనే టాక్ వినిపిస్తోంది. పవన్ కళ్యాణ్ రాజకీయాల మీద ఫుల్ ఫోకస్ పెట్టడంతో, సినిమాలకు సంబంధించిన విషయాలు ఆయనకు అత్యంత సన్నిహితుడైన త్రివిక్రమ్ చూసుకుంటూ వస్తున్నారనే మాట ఎప్పటి నుంచో వింటున్నాం. జనసేనాని సినిమాల్లోకి రీఎంట్రీ ఇచ్చిన ఆయన ప్రాజెక్ట్స్ అన్నీ దర్శకుడే సెట్ చేస్తున్నారని కూడా చెప్పుకున్నారు. ఇందులో నిజంగా త్రివిక్రమ్ పాత్ర ఎంతనేది పక్కన పెడితే, పవన్ కళ్యాణ్ హీరోగా మొదలైన 'హరి హర వీర మల్లు', 'ఉస్తాద్ భగత్ సింగ్', %నా+% చిత్రాల షూటింగ్స్ పెండింగ్ లో ఉన్నాయి. ఏపీ డిప్యూటీ సీఎంగా పవన్ బాధ్యతలు తీసుకున్న తర్వాత, ఈ సినిమాలు ఎప్పుడు పూర్తవుతాయి? ఎప్పుడు తిరిగి సెట్స్ మీదకు వెళ్తాయి? అనేది ప్రశ్నార్థంగా మారింది. దీంతో నిర్మాతల మీద అధిక భారం పడుతోంది. ఈ నేపథ్యంలో పవన్ కళ్యాణ్ తన పెండింగ్ చిత్రాలను పర్యవేక్షించే బాధ్యతను త్రివిక్రమ్‌కు అప్పగించినట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. అనుకున్న సమయానికి ఆ సినిమాలను పూర్తి చేసేందుకు నిర్మాతలతో సమన్వయం చేసుకుంటారని.. ఎప్పుడెప్పుడు పవన్ అందుబాటులో ఉంటారు, ఏ సినిమాకి ఎన్ని డేట్స్ ఇస్తారు అనేది దర్శకుడు నిర్ణయిస్తారని అంటున్నారు. ఇటీవల విజయవాడలో పవన్ కళ్యాణ్ తో త్రివిక్రమ్ భేటీ అయింది కూడా అందుకే అని.. పవన్ నటిస్తున్న ఈ మూడు ప్రాజెక్ట్‌లు పూర్తయిన తర్వాతే బన్నీ సినిమాపై ఆయన దృష్టి పెడతారని చెప్పుకుంటున్నారు. ఇదే నిజమైతే ఆలోపు అల్లు అర్జున్ మరో మూవీ చేసే అవకాశాలు లేకపోలేదు. ఏదేమైనా అల్లు అర్జున్ - త్రివిక్రమ్ శ్రీనివాస్ సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటి వరకూ వీరిద్దరి కాంబినేషన్ లో వచ్చిన 'జులాయి' 'సన్నాఫ్ సత్యమూర్తి' 'అల వైకుంఠపురములో' సినిమాలు మంచి విజయం సాధించాయి. నాలుగోసారి ఓ భారీ ప్రాజెక్ట్ కోసం చేతులు కలపబోతున్నారు. ఇప్పటికే స్టోరీ లైన్ ఫిక్స్ అయిందని, కథ కంటే ఇదొక కాన్సెప్ట్ అని నిర్మాత బన్నీ వాస్ ఈ మధ్యనే చెప్పారు. ఇది చాలా బిగ్ ప్రాజెక్ట్ అని, ప్రీ ప్రొడక్షన్‌కే ఏడాదిన్నర సమయం పడుతుందని అన్నారు. బన్నీ ప్రస్తుతం సుకుమార్ దర్శకత్వంలో 'పుష్ప 2' సినిమా చేస్తున్నారు. ఒక నెల తర్వాత ఆయన తదుపరి ప్రాజెక్ట్ పై క్లారిటీ వస్తుందని బన్నీ వాస్ తెలిపారు.

# ఖాన్‌లను వెనక్కి నెట్టి ప్రభాస్ నం.1 స్థానంలో



భారతదేశంలో గొప్ప ప్రజాదరణ పొందుతున్న స్టార్ ఎవరో సర్వేలు నిర్ధారిస్తున్నాయి. తాజాగా అందిన రిపోర్ట్ ప్రకారం ప్రభాస్ దేశంలో నంబర్-1 స్టార్ గా రికార్డులకెక్కారు. జూన్ నెలలో ఓర్మాక్స్ మీడియా జాబితా ప్రకారం ఇటీవల అత్యంత ప్రజాదరణ పొందిన హీరోగా ప్రభాస్ జనాదరణ చార్టులలో అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఈ ఘనత అతని తాజా చిత్రం కల్కి 2898 AD భారీ విజయంతో సాధ్యమైంది. ప్రభాస్ 2024 మే నెలలోను అగ్రస్థానంలో ఉన్నాడు. తాజా జాబితాలో ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నాడు. ఈ జాబితాలో బాలీవుడ్ సూపర్ స్టార్ షారుక్ ఖాన్ రెండవ స్థానంలో ఉన్నాడు. తాజా ర్యాంకింగ్స్‌లో అల్లు అర్జున్, ఎన్టీఆర్ వరుసగా నాలుగు, ఐదు స్థానాల్లో ఉండగా, రామ్ చరణ్ తొమ్మిదో స్థానంలో ఉన్నారు. కథానాయికల్లో ఆలియా భట్ అగ్రస్థానంలో ఉండగా, సమంత రూత్ ప్రభు, దీపికా పదుకొనే తర్వాతి స్థానాల్లో ఉన్నారు. తాజా రిపోర్ట్ ప్రజల్లో ప్రభాస్ విస్తృత ఆకర్షణ, ప్రభావాన్ని ఎలివేట్ చేస్తోంది. కథానాయకుడిగా అతడికి ఉన్న ఆదరణ ఎలాంటిదో, ఛరిష్మా ఎలాంటిదో కూడా ఆవిష్కరిస్తోంది. జాతీయ స్థాయిలో ఖాన్‌ల త్రయం, కపూర్ లు, రోషన్‌లు ఒకప్పుడు అని కూడా నిరూపిస్తోంది. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించిన కల్కి 2898 AD ప్రభాస్ స్థాయిని అమాంతం పెంచింది. రాజమౌళి తర్వాత ఈ ఘనత నాగ్ అశ్విన్ కే దక్కుతుంది. రాజమౌళి తర్వాత ప్రభాస్ ఎంపిక చేసుకున్న బెస్ట్ డైరెక్టర్ కూడా నాగ్ అశ్విన్ అని చెప్పాలి. మధ్యలో ప్రశాంత్ నీల్ కూడా సలార్ తో అతడి స్థాయిని పెంచాడు. కల్కి చిత్రం బాక్సాఫీస్ వద్ద పలు రికార్డులను బద్దలు కొట్టి రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరింది. 12.15 మిలియన్లకు పైగా టిక్కెట్లు అమ్ముడవడంతో ఈ చిత్రం టిక్కెట్ల విక్రయాల్లో షారుఖ్ ఖాన్ %-%జవాన్%-%ను అధిగమించింది. కల్కి చిత్రం పెద్ద సంఖ్యలో ప్రేక్షకులను ఆకర్షిస్తుంది. అనేక షోల టికెట్లు వేగంగా అమ్ముడయ్యాయి. ప్రభాస్ స్టార్ డమ్ అంతకంతకు పెరుగుతోందని కల్కి విజయం మరోసారి నిరూపించింది. ప్రభాస్ నటిస్తున్న తదుపరి చిత్రాలు రాజా సాబ్, సలార్ 2, కల్కి 2989ఏడి- 2 ఈ స్థాయిని మరింతగా పెంచుతాయని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

# దేవర.. జాన్వీ రోల్ అలా ఉంటుందా



టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ పాన్ ఇండియా మూవీ దేవరపై ఎలాంటి అంచనాలు ఉన్నాయో అందరికీ తెలిసిందే. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా కోసం తారక్ ఫ్యాన్స్ తోపాటు సినీ ప్రియులు ఎంతగానే వెయిట్ చేస్తున్నారు. మూవీకి సంబంధించి ఏ చిన్న వార్త వచ్చినా ఫుల్ సంబరపడిపోతున్నారు. పెద్ద ఎత్తున సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ వచ్చి ఆకట్టుకుంది. ఇక ఈ సినిమాతో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్.. టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇంకా దేవర రిలీజ్ కాకుండానే రామ్ చరణ్ సినిమాలో ఆఫర్ కొట్టేసింది. మరిన్ని ఆఫర్స్ కూడా ఆమెకు క్యూ కడుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఎప్పటి నుంచో టాలీవుడ్ కు రావాలని చూస్తున్న జాన్వీ... తెలుగు డెబ్యూ మూవీ దేవరను బాగా ప్రమోట్ చేస్తోంది. ఇప్పటికే పలు సందర్భాల్లో దేవరకు సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. తాజాగా తన హిందీ మూవీ ఉలజ్ ప్రమోషన్స్ లో భాగంగా మరోసారి దేవర సినిమా గురించి మాట్లాడింది జాన్వీ. మూవీలో తన పాత్ర ఎలా ఉంటుందో చెప్పింది. తంగం పాత్రలో కనిపించనున్న అమ్మడు.. తన రోల్ సరదాగా ఉంటుందని చెప్పింది. ఆడుతూ పాడుతూ రొమాన్స్ చేసే రోల్ అని తెలిపింది. ఫస్ట్ పార్ట్ కన్నా రెండో భాగంలోనే తన పాత్ర ఎక్కువగా ఉంటుందని పేర్కొంది. తారక్ తో డ్యాన్స్ విషయంపై కూడా మాట్లాడింది. ఇప్పటికే జూనియర్ ఎన్టీఆర్ తో ఒక సాంగ్ చేశానని తెలిపింది. నెక్స్ట్ సాంగ్ కోసం వెయిట్ చేస్తున్నట్లు చెప్పింది. అయితే దేవర షూటింగ్ ప్రస్తుతం చివరి దశలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఫుడ్ పాయిజన్ వల్ల అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన జాన్వీ.. త్వరలో తన పార్ట్ ను కంప్లీట్ చేయనుందని తెలుస్తోంది. ఓ పాటను చేయాల్సి ఉన్నట్లు సమాచారం. మరికొన్ని రోజుల్లో ఆ సాంగ్ షూట్ జరగనున్నట్లు వినికిడి. అయితే.. రామ్ చరణ్, బుచ్చిబాబు ప్రాజెక్టు త్వరలో స్టార్ట్ కానున్నట్లు తెలుస్తోంది. దీంతోపాటు ప్రభాస్ తో కూడా జాన్వీ నటిస్తుందని ఈ మధ్య వార్తలు వచ్చాయి. నేచురల్ స్టార్ నాని, శ్రీకాంత్ ఓదెల కాంబోలో రానున్న సినిమా కోసం ఆమెను సంప్రదించారని టాక్ వచ్చింది. దేవర-1 అయ్యాక కూడా వచ్చే ఏడాది స్టార్ట్ కానున్న సెకండ్ పార్ట్ లో కూడా నటించనుంది. దీంతో జాన్వీ ఇక్కడ బిజీగా మారనుందని టాక్. మరి చూడాలి జాన్వీ తెలుగు కెరీర్ ఎలా ఉంటుందో!

# మెగా హీరో సినిమాలో జై బాలయ్య!



టాలీవుడ్ యంగ్ హీరో అల్లు శిరీష్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'బడ్డీ'. యాక్షన్ ప్యాక్డ్ రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఒక టెడ్డీ బేర్ కీలక పాత్ర పోషిస్తోంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ రిలీజ్ కు రెడీ అయింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, టీజర్, ట్రైలర్, సాంగ్స్.. సినిమాపై అందరిలో ఆసక్తిని కలిగించాయి. అయితే ఇప్పుడు ఈ చిత్రానికి సంబంధించిన ఓ ఆసక్తికరమైన విషయం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. 'బడ్డీ' మూవీలో నటసింహం నందమూరి బాలకృష్ణ రిఫరెన్స్ ఉంటుందట. ఓ యాక్షన్ సీక్వెన్స్ లో 'జై బాలయ్య' అనే స్లోగన్ వినిపిస్తుందట. 'భగవంత్ కేసరి' థీమ్ మ్యూజిక్ తో వచ్చే ఈ సన్నివేశం ప్రేక్షకులను సర్ ప్రైజ్ చేస్తుందని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. మెగా ఫ్యామిలీ హీరో సినిమాలో నందమూరి హీరో రిఫరెన్స్ ఉండటం ఇరు వర్గాల అభిమానులను ఆకర్షిస్తోంది. ఇదే నిజమైతే 'జై బాలయ్య' స్లోగన్స్ తో థియేటర్లు దద్దరిల్లిపోవడం గ్యారంటీ అని కామెంట్స్ చేస్తున్నారు. మెగా ఫ్యామిలీతో బాలకృష్ణకు ప్రత్యేకమైన అనుబంధం ఉంది. నిర్మాత అల్లు అరవింద్ ఆహా ఓటీటీ వేదికగా 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్బీకే' అనే టాక్ షోతో బాలయ్యను హోస్టుగా పరిచయం చేసారు. ఆయనలోని మరో కోణాన్ని జనాలకు తెలిసేలా చేసారు. ఆ తర్వాత అల్లు అర్జున్, బాలకృష్ణ కలిసి పలు సందర్భాల్లో ఒకే వేదికను పంచుకున్నారు. అల్లు శిరీష్ చివరి సినిమా 'ఊర్వశివో రాక్షసివో' ప్రీ రిలీజ్ ఈవెంట్ కు బాలయ్య చీఫ్ గెస్టుగా హాజరయ్యారు. ఈ క్రమంలో శిరీష్ తన 'బడ్డీ' సినిమాలో జై బాలయ్య అంటూ ఆయన మీదున్న అభిమానాన్ని చాటుకోబోతున్నారనే టాక్ వినిపిస్తోంది. నిజానికి 'జై బాలయ్య' అనే స్లోగన్ ఒకప్పుడు ట్రోలింగ్ కోసం ఎక్కువగా ఉపయోగించినప్పటికీ, ఇప్పుడు మాత్రం ప్రేక్షకులకు అదొక ఎమోషన్ గా మారిపోయింది. ఎక్కడైనా, సందర్భం ఏదైనా ఆ స్లోగన్ వినపడితే చాలు ఆటోమేటిక్ గా అక్కడున్న వారంతా జై కొడుతున్నారు. నిన్నటికి నిన్న 'రాయన్' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో డైరెక్టర్ గోపీచంద్ మలినేని జై బాలయ్య అంటూ అక్కడున్న వారిని ఉత్సాహపరిచారు. తాజాగా ఆహా ఓటీటీలో అనౌన్స్ చేసిన 'బాలు గాని టాకీస్' సినిమా పోస్టర్ మీద 'జై బాలయ్య' అని ఉండటాన్ని గమనించవచ్చు. ఇక 'బడ్డీ' విషయానికొస్తే.. అల్లు శిరీష్ కాస్త గ్యాప్ తీసుకొని చేసిన సినిమా ఇది. కథంతా ఓ టెడ్డీ బేర్ చుట్టూ సాగుతుందని తెలుస్తోంది. ఇందులో పైలట్ ఆదిత్య రామ్ పాత్రలో శిరీష్ కనిపించనున్నారు. టెడ్డీ బేర్ తో కలిసి ఆయన చేసే విన్యాసాలు ఆడియన్స్ ను ఆకట్టుకుంటాయని చిత్ర యూనిట్ భావిస్తోంది. కచ్చితంగా సక్సెస్ సాధిస్తుందని ధీమాగా ఉన్నారు. ఇందులో గాయత్రి భరద్వాజ్, ప్రిషా రాజేశ్ సింగ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. అజ్మల్ అమీర్ కీలక పాత్ర పోషించగా.. అలీ, ముఖేష్ కుమార్ ఇతర పాత్రలు పోషించారు. 'బడ్డీ' చిత్రానికి శామ్ ఆంటోన్ దర్శకత్వం వహిస్తున్నారు. స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, అధన జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. హిప్ హాప్ తమిజ సంగీతం సమకూరుస్తున్నారు. కృష్ణన్ వసంత్ సినిమాటోగ్రఫీ అందించగా.. రూబెన్ ఎడిటింగ్ వర్క్ చేస్తున్నారు. ఆగస్టు 2న ఈ సినిమాని గ్రాండ్ గా రిలీజ్ చెయ్యడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. మరి అల్లు శిరీష్ ఈ చిత్రం ఎలాంటి విజయాన్ని అందిస్తుందో చూడాలి.

# పారిస్ ఒలింపిక్స్.. ఆఖరి మజిలీలో ఆశ తీర్చుకుంటారా!



రోహన్ బోపన్న (టెన్నిస్).. దీపిక కుమారి (ఆర్చరీ).. శరత్ కమల్ (టేబుల్ టెన్నిస్)! ఈ ముగ్గురు తమ ఆటల్లో ఎంతో పేరు సంపాదించారు.. స్టార్లుగా ఎదిగారు. ఆ ఆటలకు చిరునామాగా మారారు. కానీ వాళ్ల సుదీర్ఘ కెరీర్‌లో ఒక్క వెలితి ఉండిపోయింది. ఆ వెలితి తీర్చుకోకుండానే కెరీర్లు ముగిస్తాయా అన్న బాధ కూడా వారిలో ఉంది. అదే ఒలింపిక్ పతకం! క్రీడాకారులెవరికైనా అంతిమ లక్ష్యం ఇదే. బోపన్న, దీపిక, శరత్ ఇప్పుడు తమ కెరీర్‌లో చివరిసారి ఆ లక్ష్యాన్ని అందుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. 'వన్ లాస్ట్ షాట్' అంటూ ఈ ముగ్గురూ పారిస్‌కు వెళ్లారు. భారత్‌కు పతకంతో తిరిగి రావాలనే సంకల్పంతో బరిలో దిగుతున్నారు.

పెద్దోడు పట్టేస్తాడా?

పారిస్ ఒలింపిక్స్‌లో పోటీపడుతున్న భారత బృందంలో 44 ఏళ్ల రోహన్ బోపన్నే పెద్ద వయస్కుడు. లేటు వయసులో ఘాటుగా ఆడుతున్న ఈ టెన్నిస్ స్టార్.. తన చివరి ప్రయత్నంలో పతకం పట్టాలనే సంకల్పంతో ఉన్నాడు. ఇటీవల అతడి ఫామ్ చూస్తే అదంత పెద్ద కష్టం కాదేమో అనిపిస్తుంది. ఈ ఏడాది బోపన్న ఆస్ట్రేలియన్ ఓపెన్‌తో పాటు మియామి టైటిళ్లు గెలిచాడు. అయితే పారిస్‌లో అతడు ఆడేది భారత ఆటగాడు శ్రీరామ్ బాలాజీతో! ఇప్పటివరకు మాథ్యూ ఎబ్డెన్ (ఆస్ట్రేలియా) జతగా దూసుకెళ్తున్న బోపన్న.. బాలాజీతో ఏమేరకు సమన్వయం సాధిస్తాడన్నది ప్రశ్న. అన్నీ కలిసొస్తే పోడియంపై నిలవగల సత్తా భారత జంటకు ఉంది. 2016 రియో ఒలింపిక్స్‌లో బోపన్నకు ఒలింపిక్స్ పతకం సాధించే సువర్ణావకాశం చేజారింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో సానియామీర్జా జతగా అతడు సెమీఫైనల్‌కు చేరాడు. సెమీస్‌లో కొద్దిలో భారత జోడీ ఓడింది. కాంస్యమైనా సాధిస్తుంది అనకుంటే అక్కడా బోపన్న ద్వయానికి కలిసిరాలేదు. ఇప్పుడా అనుభవంతో బోపన్న ఆఖరి ప్రయత్నంగా పారిస్‌లో దిగుతున్నాడు. మరి పతకం తెస్తాడా, లేదా అనేది ఆసక్తికరం.

2004 నుంచి..

ఒలింపిక్స్‌లో ఆచంట శరత్‌కమల్‌ది అలుపెరుగని ప్రయాణం. 2004 ఏథెన్స్ ఒలింపిక్స్ నుంచి క్రమంతప్పకుండా క్రీడలకు వెళున్న అతడు పతకం కోసం చకోర పక్షిలా వేచి చూస్తూనే ఉన్నాడు. ఒకప్పటితో పోలిస్తే ఇప్పుడు ఎంతో అనుభవం, పరిణతి సంపాదించిన శరత్.. తన చివరి ప్రయత్నంలో సఫలం కావాలనే పట్టుదలతో ఉన్నాడు. అతడి ఆశ కూడా అత్యాశ కాదు. ఎందుకంటే ఇటీవల శరత్ ఫామ్ బాగుంది. యువ క్రీడాకారులతో పోటీపడుతూ ర్యాంకుల్లోనూ మెరుగయ్యాడు. కామన్వెల్త్, ఆసియా క్రీడల్లో పతకాలతో సత్తా చాటాడు. ముఖ్యంగా 2022 కామన్వెల్త్ క్రీడల్లో సింగిల్స్, మిక్స్‌డ్ డబుల్స్, పురుషుల టీమ్ విభాగాల్లో స్వర్ణాలతో మెరిశాడు. ఈనేపథ్యంలో ఒలింపిక్స్‌లో అదరగొట్టి పతకం పట్టేయాలని అతడు కలలుగంటున్నాడు. ఒకవేళ అది సాధ్యమైతే నిజంగా అద్భుతమే.. ఓ చరిత్రే! ఎందుకంటే టీటీలో ఇప్పటివరకు ఒక్క ఒలింపిక్ పతకం రాలేదు. సింగిల్స్, డబుల్స్‌లోనే కాదు మిక్స్‌డ్ డబుల్స్‌లోనూ శరత్ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నాడు.

గురి కుదిరేనా!

దీపిక కుమారి.. ఆర్చరీలో నంబర్‌వన్ కూడా అయింది. ప్రపంచ ఛాంపియన్‌షిప్, ప్రపంచకప్‌లలో ఈ ఝార్ఖండ్ అమ్మాయి ఎన్నో పతకాలు కొల్లగొట్టింది. కానీ ఒలింపిక్స్‌కు వచ్చేసరికి రిక్తహస్తమే. ప్రతిసారీ ఎన్నో ఆశలతో వెళ్లడం వెనక్కి వచ్చేయడం. 2012 లండన్ ఒలింపిక్స్ మొదలుపెట్టి ఆమెకు ప్రతిసారీ నిరాశే ఎదురైంది. ఒలింపిక్స్‌లో క్వార్టర్ ఫైనల్‌కు వెళ్లడమే దీపికకు అత్యుత్తమ ప్రదర్శన. 2020 ఒలింపిక్స్ తర్వాత ఈ స్టార్ పని అయిపోయిందని అంతా అనుకున్నారు. పెళ్లి కావడం..బిడ్డకు జన్మనివ్వడంతో ఇక ఆమె ఆటలో కొనసాగదని భావించారు. దీనికితోడు అనారోగ్య సమస్యలు చాలాకాలం దీపికను ఆర్చరీకి దూరం చేశాయి. అయినా మొక్కవోని దీక్షతో ఆమె పునరాగమనం చేసింది. ఆర్చర్ అయిన భర్త అతానుదాస్ అండతో ఆటలో మళ్లీ తన మార్కు చూపిస్తోంది. 2024 షాంగై ప్రపంచకప్‌లో రజతంతో సత్తా చాటింది. అదే క్రమంలో పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన దీపిక ఈసారి పతకం తెస్తాననే ధీమా వ్యక్తం చేస్తోంది. సింగిల్స్, టీమ్ విభాగాల్లో ఆమె అదృష్టం పరీక్షించుకుంటోంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com